

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 327 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 24, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# రిజర్వేషన్ల సీట్ల..
# కోటాలో కోత !

- ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో ఏం జరుగుతుంది
- భారీ సంఖ్యలో దూసుకు వస్తున్న ఈడబ్ల్యూఎస్ కోట
- సెకండ్ ఫేసులో ఎక్కడ చూసినా ఓసీలదే హవా.!
- స్థానికేతరతపై కోర్టులో నడిచిన కేసుల అప్లికేషన్లు ఏమైనాయి
- ఆల్ ఇండియా కోటాలో వచ్చినటువంటి ర్యాంక్స్ ఎవరివి
- సీట్ల కేటాయింపు సజావుగా సాగిందా అన్యాయం జరిగిందా
- 50 శాతం జనరల్ 50శాతం కేటగిరీల
- ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు సీట్ల కేటాయింపు ఎలా నిర్ధారించారు
- ఓసి జనరల్ ఓసి ఫిమేల్ క్యాటగిరీలకు ఎన్నెన్ని సీట్లు వస్తాయి
- రిజర్వేషన్ల కేటగిరీలలో ఎంతమంది ఓపెన్ సీట్లు పొందుకున్నారు
- డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో రిజర్వేషన్ల విద్యార్థులకు అన్యాయం జరుగుతుందని డాక్టర్ బరిగెల శివ ఆరోపించారు.స్థానికత స్థానికేతరతకు సంబంధించిన అంశంలో 450 పైన విద్యార్థిని న్యాయస్థానంను ఆశ్రయించగా ప్రభుత్వం సమర్పించిన స్థానికత ఆధారాలను పరిగణలోకి తీసుకొని కోర్టు స్థానికేతరులకు సీట్లు కేటాయించేది లేదంటూ అభ్యర్థుల కేసును రద్దు పరచడం ఒకరకంగా తెలంగాణ ప్రాంతానికి చెందిన పేద విద్యార్థులకు పూర్తి భరోసా పూర్తి న్యాయం కల్పించినట్లుగా భావించడమైనదని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీట్ల కేటాయింపు ఏకపక్షంగా జరిగినట్లుగా ఆయా కళాశాలలకు రిజర్వేషన్ల ప్రకారం కేటాయించబడిన సీట్ల జాబితాను చూస్తే స్పష్టంగా అర్థమవుతుందన్నారు.తెలంగాణఅసెంబ్లీ తీర్మానించిన విధంగా రిజర్వేషన్ల హక్కుల్లో భాగంగా బీసీలకు రావాల్సిన 42శాతం సీట్ల కేటాయింపు ఎస్సీలకు రావాల్సిన 15 శాతం సీట్ల కేటాయింపు సజావుగా జరగలేదనేది సీట్లు పొందుకున్న విద్యార్థుల సంఖ్య స్పష్టం చేస్తుందన్నారు.మొత్తంగా మొదటి కౌన్సిలింగ్ రెండవ కౌన్సిలింగ్ పూర్తయ్యాక ఓసి జనరల్ ఓసి ఉమెన్ ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన ఎంబీబీఎస్ సీట్ల లెక్కలను పసిగట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.జనరల్ సీట్లలో రిజర్వేషన్లకు సంబంధించిన టాప్ మార్క్స్ ,టాప్ ర్యాంక్స్ కలిగిన

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్






## నేడు విద్యా రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలు

మొదటి సంవత్సరం సందర్భంగా ఘనంగా నిర్వహిస్తున్నారు

కళ్ళేపెల్లి సుధారాణి గోపాల్ గారాల పుత్రుడు

పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న జై భీమ్ సంస్థల చైర్మన్

2



## ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

- కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి
- పభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రౌడీ షీటర్కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది
- పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం

2



7

## ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

పజల సమస్యలపై గళమెత్తుతూనే ఉంటాం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

## గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్గా తెలంగాణ

తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్బాబు

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# రిజర్వేషన్ల సీట్ల కోటాలో కోత

మొదటి పేజీ తరువాయి



విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో సీట్లు పొందుకోలేకపోయారని దానికి ప్రధాన కారణం ఏమిటో అర్థం కావడం లేదన్నారు.ఎస్సీ జాబితాకు చెందిన రిజర్వేషన్లలో రావలసిన సీట్లు కోతపడ్డాయని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలలో ప్రభుత్వ ఎంబిబిఎస్ సీట్ల కేటాయింపు సజావుగా సాగినట్లయితే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి కళాశాలలకు ఎన్ని వేల సీట్లు ఉన్నాయో వాటిలో ఏ కులానికి చెందిన మెరిట్ కలిగిన విద్యార్థులు ప్రభుత్వ సీట్లు పొందుకున్నారో వాటి లెక్కల ఆధారాలను బయటపెట్టాల్సిన అవసరం ఉందన్నారు.కళాశాలలకు కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించబడినట్లయితే ప్రతి ప్రభుత్వ కళాశాలలో ఎక్కువ శాతం సీట్లు ఓసీ కేటగిరీకి కేటాయించబడగా తక్కువ శాతం సీట్లతో ఇతర కేటగిరీలు సర్దిపెట్టుకున్నాయన్నారు.మొదటి కౌన్సిలింగ్ రెండవ కౌన్సిలింగ్ గాను ఇప్పటివరకు కేటాయించబడిన సీట్లలో కళాశాలల వారీగా సీట్లు పొందుకున్న అభ్యర్థుల జాబితాలలో కళాశాలకు కేటాయించబడిన కేటగిరి సీట్లకు రిజర్వేషన్ల సీట్లకు జనరల్ సీట్లకు ఎలాంటి వ్యత్యాసాలు కనిపిస్తున్నాయో పసిగట్టాల్సిన అవసరం ఉందన్నారు.మొదటి కౌన్సిలింగ్ కు ఆన్లైన్ ద్వారా వెబ్ ఆప్షన్స్ పెట్టుకున్న ఎంబిబిఎస్ విద్యార్థుల జాబితాలలో కులాల వారిగా కళాశాలలకు కేటాయించబడిన సీట్లలో సీట్లు పొందుకున్న అభ్యర్థుల జాబితాలను విడదీసి గమనించాల్సిన అవసరం ఉందన్నారు.రెండవ కౌన్సిలింగ్ సంబంధించి కేటాయించబడిన సీట్లలో ఆన్లైన్ ద్వారా వెబ్ ఆప్షన్స్ పెట్టుకొని సీట్లు పొందుకున్న విద్యార్థులలో అభ్యర్థుల జాబితాల ఆధారంగా కులాల వారిగా ఎంతమంది విద్యార్థులు సీట్లు పొందుకున్నారో విడదీసి గమనించాల్సిన అవసరం ఉందన్నారు.దీన్నిబట్టి చూస్తే ఎంబిబిఎస్ సీట్ల కోటాలో కోతపడ్డదని రిజర్వేషన్ సీట్ల వాటా ఈడబ్ల్యూఎస్ కోటాకు మళ్ళించబడినట్లుగా ప్రధానమైన ఆరోపణలు వెలువెత్తుతున్నాయన్నారు. రిజర్వేషన్లలో సీట్లు కోతపడడంతో ఎస్సీ జాబితాకు సంబంధించి ఎంబిబిఎస్ సీట్లు పొందుకోవాల్సిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో నష్టపోయారని గుర్తు చేశారు.ప్రధాన కళాశాలలో ఏ ర్యాంకులు కలిగిన విద్యార్థులు సీట్లు పొందుకున్నారో వాళ్ల కులాల ఆధారంగా కేటాయించబడిన సీట్లను విచారించాలన్నారు.ఆల్ ఇండియా కోటాలో 15శాతం కేటాయించబడాల్సిన సీట్లలో ఆన్లైన్ అప్లికేషన్స్ ఆధారంగావెబ్ ఆప్షన్స్ పెట్టుకున్న విద్యార్థులు తెలంగాణ స్థానికత కోసం కేసులు వేయబడిన విద్యార్థి అభ్యర్థులు ఎవరైనా ఉన్నారా వెలుగులోకి రావాల్సి ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు మొదటి రెండవ కౌన్సిలింగ్ స్పూర్తవ్వగా ఇప్పటివరకు కేటాయించబడిన సీట్లలో ర్యాంకుల వారిగా కులాల వారీగా రిజర్వేషన్ల ప్రకారం ఎవరెవరు ఎన్ని సీట్లు పొందుకున్నారో ప్రభుత్వ పెద్దలు తెలపాలన్నారు.వైద్యశాఖ నిర్లక్ష్యమో అధికారుల అత్యుత్సాహమో తెలియదు గాని బడుగు బలహీన వర్గాల పేద బిడ్డలు వైద్య సీట్లు పొందుకోవడంలో ఎక్కడ ఏర్పడకుండా వెనకడుగు వేయబడుతున్నారని దానికి ప్రధాన కారణం ఈడబ్ల్యూఎస్ కోటాను అనుకున్న స్థాయి కన్నా ఎక్కువ శాతం నింపడం వల్లనే ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యాయని తెలిపారు.అందులో భాగంగానే ప్రధాన కళాశాలలో ఎక్కువ శాతం సీట్లను జనరల్ కేటగిరీలకు కేటాయిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించడం పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని మొత్తం మీద మొదటి రెండు కౌన్సిలింగ్ పూర్తయిన పిదప మూడో కౌన్సిలింగ్ స్పాట్ కౌన్సెలింగ్ కొరకు ఎదురుచూస్తున్న విద్యార్థులకు ప్రభుత్వ వైద్య సీట్లు లభిస్తాయో లభించవో దిగులుతో ఉంటున్నట్లుగా విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు.వైద్య కలను సాధించుకోవాలనే లక్ష్యాన్ని చేరుకోలేక రిజర్వేషన్ల హక్కుల కల్పన మధ్యస్థంగా దారి తప్పడంతో వైద్య సీట్లు పొందుకోవాల్సిన పేద విద్యార్థుల ఆశలు అడియాశలయ్యే ఆస్కారం లేకపోలేదన్నారు.ప్రతి కళాశాలకు ప్రభుత్వ సీట్లు పెంచుకోనైనా రిజర్వేషన్ల హక్కుల ప్రకారం పేద విద్యార్థులకు సీట్లు లభించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని తెలియజేశారు.

## నేడు విద్యా రామ్ చరణ్ తేజ్ జన్మదిన వేడుకలు

మొదటి సంవత్సరం సందర్భంగా ఘనంగా నిర్వహిస్తున్నారు.
కళ్లేపెల్లి సుధారాణి గోపాల్ గారాల పుత్రుడు.
పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న జై భీమ్ సంస్థల చైర్మన్.

**చొప్పదండి (జై భీమ్ న్యూస్)**



కల్లేపెల్లి సుధారాణి గోపాల్ దంపతులకు జన్మించిన గారాల పుత్రుడు విద్యా రామ్ చరణ్ తేజ్ మొదటి జన్మదిన వేడుకలు నేడు అంగరంగ వైభవంగా జరుగుతుండగా చిన్నారున్ని దీవించడానికి జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఈ పుట్టినరోజు వేడుకలకు ప్రత్యేకంగా నిలవనున్నారు.మొదటి సంవత్స పుట్టినరోజు కావడంతో కుటుంబం అంతా ఆనంద భరితమైన పండుగ వాతావరణం ఏర్పాటు చేసుకున్నారు.బంధుమిత్రులు తోటి స్నేహితులతో ఆనందవంతంగా జరుపుకుంటున్న ఈ పుట్టినరోజు ఎంతో కాలం పాటు గుర్తుండిపోయే విధంగా నిర్వహిస్తున్నట్లు చిన్నారుని తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తెలియజేశారు.విద్యా రామ్ చరణ్ తేజ్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు లెక్కలేనని జరుపుకోవాలని కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నారు.

## తెలంగాణ పదో తరగతి ఫీజుల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,అక్టోబర్23(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలను డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. అక్టోబరు 30వ తేదీ నుంచి నవంబర్ 13 లోపు పాఠశాల హెడ్‌మాస్టర్లకు విద్యార్థులు ఫీజు చెల్లించాలని తెలిపింది. హెచ్ఎంలు ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 14 లోపు ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 29 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 2 నుంచి 11వ తేదీవరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 నుంచి 29 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు.

## హైకోర్టు తీర్పు తర్వాత.. స్థానిక ఎన్నికలపై నిర్ణయం

మరోమారు కేబినేట్‌లో చర్చిస్తాం
వివరాలు వెల్లడించిన మంరతి పొంగులేటి

**హైదరాబాద్,అక్టోబర్23(జై భీమ్ న్యూస్) :**

హైకోర్టు తీర్పు తర్వాత.. స్థానిక ఎన్నికలపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. "బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. హైకోర్టులో వచ్చేనెల 3న కేసు విచారణ ఉంది. ఉన్నత న్యాయస్థానం తీర్పు వచ్చిన తర్వాత కేబినెట్‌లో చర్చించి స్థానిక ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటాం అని అన్నారు. వచ్చేనెల 7న మళ్లీ కేబినెట్ సమావేశం ఉంటుంది. రాష్ట్రంలోని నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయించాం. 1500 మెగావాట్ల బ్యాటరీ విద్యుత్ స్టోరేజ్ ప్లాంట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. రామగుండం థర్మల్ ప్లాంట్‌ను డిస్‌మేంటిల్ చేయాలని నిర్ణయించాం. నల్గొండలోని ఫ్లోరైడ్ బాధితులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. శ్రీశైలం నుంచి నల్గొండకు గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వాలని గతంలో నిర్ణయించాం. నల్గొండకు నీటిని తీసుకొచ్చేందుకు 44 కి.మీ టన్నెల్ నిర్మించాలి. టన్నెల్ బోర్ మిషన్ తో కాకుండా.. కొత్త టెక్నాలజీ ఉపయోగించి టన్నెల్ పూర్తి చేయాలని కేబినెట్‌లో నిర్ణయించాం" అని మంత్రి పొంగులేటి తెలిపారు.

## తుమ్మలతో పసుపుబోర్డు సెక్రటరీ భేటీ

**హైదరాబాద,అక్టోబర్23(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో కొత్తగా ఏర్పాటైన పసుపు బోర్డు గత ఆరు నెలలుగా చేపట్టిన కార్యక్రమాల వివరాలు బోర్డు సెక్రెటరీ ఎన్. భవానీశ్రీ.. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వివరించారు. సచివాలయంలో మంత్రి తుమ్మలను ఆమె మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయిల్‌పామ్‌లో అంతర పంటగా పసుపు సాగుచేసే అవకాశాలను పరిశీలించాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం సాగులో ఉన్న రకాలకు బదులుగా అధిక కుర్కుమిన్ శాతం ఉన్న రకాలు సాగు చేయించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. పసుపు ఉత్పాదకాల మార్కెటింగ్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పసుపు రైతు ఉత్పత్తి సంఘాలను గుర్తించి రూ.23 లక్షల వరకు రాయితీ కల్పించాలని భవానీశ్రీ కోరారు.

## కాకినాడ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడి ఆత్మహత్య

**అమరావతి, అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

కాకినాడ జిల్లా తుని జగన్నాథగిరి గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికపై నిన్న నారాయణరావు అనే వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. నిందితుడు తాను బాలికకు తాతయ్యనని చెప్పి పాఠశాల నుంచి తీసుకెళ్లాడు. తోటలోకి తీసుకెళ్లగా, స్థానికుడు నిలదీయడంతో ఈ విషయం బయటపడింది. బాధితురాలి బంధువుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. న్యాయమూర్తి ముందు హాజరు పరిచేందుకు రాత్రి తీసుకువెళుతుండగా టాయిలెట్ వస్తుందని చెప్పిన నారాయణరావు.. చెరువులో దూకాడు. రాత్రంతా వెతికినా డెడ్ బాడీ దొరకలేదు. ఉదయం ఫైర్ , పోలీస్ సిబ్బంది గజ ఇతగాళ్లతో వెతకగా బాడీ దొరికింది. నారాయణరావు చేసిన తప్పుకి పశ్చాత్తాపంతో సిగ్గుపడి ఆత్మహత్య ప్రయత్నం చేసి ఉండొచ్చు లేదా అనుకోకుండా చెరువులో పడిపోయి ఉండొచ్చు అని భావిస్తున్నాం అన్నారు పోలీసులు. స్కూల్ ఎదుట ఆందోళనకు దిగిన బాలిక బంధువులు తాతయ్యనని చెబితే ఎలా పంపించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు స్కూల్ ప్రిన్సిపాల్‌ను కూడా విచారించారు.

## హనుమకొండ శిశు గృహంలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా పరిధిలోని శిశు గృహంలో ఒప్పంద ప్రాతిపదికన నర్స్, చౌకిదార్ పోస్టుల భర్తీకి అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాలతో కలిపి ఈ నెల 24వ తేది నుంచి 31వ తేది వరకు హనుమకొండ సుబేదారిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో జీ-1, జీ-2 బ్లాక్‌లో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. అర్హులైన అభ్యర్థులను మౌఖిక పరీక్ష (ఇంటర్వ్యూ) ద్వారా ఎంపిక చేస్తారని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు నర్స్‌కు ?11,916/-, చౌకిదార్‌కు ?7,944/- వేతనం చెల్లిస్తారు. ఈ నియామక ప్రక్రియను ఎటువంటి కారణం చెప్పకుండా రద్దు చేసే పూర్తి అధికారం జిల్లా కలెక్టర్, హనుమకొండకి ఉందని జె. జయంతి పేర్కొన్నారు.

## జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జానపద నృత్య పోటీలు



**వరంగల్ జై భీమ్ న్యూస్**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జానపద నృత్య పోటీలు గురువారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శంభునిపేటలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉండ్రాతి సుజన్ తేజ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, 64 కళలలో నృత్యానికి ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. జానపద నృత్యం గ్రామీణ ప్రజల గుండెచప్పులను ప్రతిధ్వనించే కళారూపమని, ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని ఆమె అన్నారు. ఈ పోటీలలో కేజీబీవీ నెక్కొండ ప్రథమ స్థానం, కేజీబీవీ చెన్నారావుపేట ద్వితీయ స్థానం, జడ్పిహెచ్ఎస్ రాయపర్తి తృతీయ స్థానం సాధించాయి. విజేతలకు మెమెంటోలు మరియు నగదు బహుమతులు అందజేయబడ్డాయి. రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని జిల్లాకు పేరు తెచ్చుకోవాలని విద్యార్థులను సుజన్ తేజ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్, చైతన్య నవ్యజ జడ్జెస్‌గా వ్యవహరించగా, స్థానిక ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేస్తాం

ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి

**ఆత్మకూర్ జై బీమ్ న్యూస్:-**



యువతతోనే కాంగ్రెస్ పార్టీకి బంగారు భవిష్యత్తు ఉంటుందన్న విషయం అధిష్టానం గుర్తించిందని ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాదులోని వేం నరేందర్ రెడ్డి నివాసంలో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిసి యువత సమస్యలను వివరించారు. యూత్ కాంగ్రెస్ నేతలకు ముఖ్యమంత్రి ప్రత్యేక గుర్తింపు ఇస్తున్నారు మీరు పార్టీ అభివృద్ధికి కోసం మరింత కృషి చేయాలని వేం నరేందర్ రెడ్డి సూచించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నేతలకు స్థానం కల్పిస్తామని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. మీకు ఎలాంటి అవసరం వచ్చిన మేము అండగా ఉంటాం.యువత స్థానిక సంస్థ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు కోసం పాటుపడాలన్నారు. యువతకు అన్ని విధాలుగా అండగా నిలిచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని భరోసానిచ్చారని మాదాసి శ్రీధర్ తెలిపారు. అనంతరం గాంధీభవన్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కల్వకుంట్ల కెసిఆర్ కుటుంబ అవినీతిని వివరిస్తూ ప్రెస్మీట్లో పాల్గొన్నారు.

## రోడ్డుపైనే బిడ్డకు జన్మనిచ్చిన గిరిజన మహిళ

ఆసిఫాబాద్ జిల్లా సావాతిగూడ గ్రామంలో సంఘటన

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**



సావాతిగూడ గ్రామంలో మానవతను కదిలించే సంఘటన చోటుచేసుకుంది. స్థానిక గిరిజన మహిళ సీడాం మార్కు బాయి గురువారం తీవ్ర పురిటి నొప్పులతో బాధపడుతుండగా, గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేకపోవడంతో 108 అంబులెన్స్ గ్రామానికి చేరుకోలేకపోయింది. తదుపరి ఆమె కుటుంబ సభ్యులు ఆ మహిళను మూడుకు పైగా కిలోమీటర్లు నడిపిస్తూ అంబులెన్స్ వైపు తీసుకెళ్తుండగా, మార్గమధ్యంలోనే రోడ్డుపైనే పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ క్షేమంగా ఉండటంతో వారిని వెంటనే ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. గ్రామంలో కనీస రోడ్డు సౌకర్యం లేకపోవడం, ఈ ఘటన ద్వారా మరోసారి వెలుగులోకి వచ్చింది. స్థానికులు ప్రభుత్వం తక్షణమే రహదారి సదుపాయాలను మెరుగుపరచాలని కోరుతున్నారు.

# పత్తి రైతుల కోసం కపాస్ కిసాన్ యాప్.కలెక్టర్ డాక్టర్ సత్యశారదా





**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ ( కాపాస్ కిసాన్ అప్ ) ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. ఉత్పత్తులను కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) కు సులభంగా , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమ్ముకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని దేసైపెల్లి, ముద్దునూరు,బంధంపెల్లి, గ్రామాల పత్తి రైతులకు కిసాన్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, ఆధార్ , భూమి రికార్డుల ద్వారా సులభంగా నమోదు చేసుకోవడం వంటి సదుపాయాలున్నాయని అన్నారు. ఆధార్ నంబర్‌తో స్వీయ-నమోదుతో పాటుమార్కెట్‌లో రద్దీని తగ్గించడానికి , క్యూలను నివారించడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతో పాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు. ముందుగా ప్లేస్టోర్ నుంచి కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని యాప్‌లో ఆధార్, భూమి రికార్డులు (పట్టాదారు పాస్‌బుక్), పంట రకం, విస్తీర్ణం, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నారు.పత్తి అమ్మాలనుకుంటున్న మార్కెట్‌ను ఎంచుకుని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.నాణ్యమైన పత్తి కి మంచి మద్దతు ధర 8,110 వస్తుందని తెలియచేశారు. పత్తి ఏరడానికి కాటన్ బ్యాగ్స్, పాత చీరలు వాడాలని, ప్లాస్టిక్ సంచులు వాడరాదని, తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్స్, ప్రైమరీ స్కూల్స్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , నర్సంపేట ఎ.డి.ఏ దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి మాధవి, ఏ.ఈ.ఓ లు హనుమంతు, విజయ్, రాజేశ్ ఆయా గ్రామాల పత్తి రైతులు పాల్గొన్నారు.

## రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడచ్చు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్






**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు.అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఇవి శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వంమహిళలు, పిల్లలు, దివ్యాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ

### హనుమకొండ జిల్లా శిశు గృహాలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ పరిధిలోని శిశు గృహాలో ఒప్పంద ప్రాతిపదికన నర్స్, చౌకిదార్ ఉద్యోగాల నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి తెలియచేసారు. అర్హత, అనుభవం, వయసు, తదితర పూర్తి వివరాలకు హనుమకొండ సుబేదారిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్), జీ1, జీ2 బ్లాక్ లో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను సంబందిత దృవ పత్రాలు జత చేసి ఈనెల ఇరవై నాలుగవ తేది నుంచి ముప్పై ఒకటవ తేది లోపు మా కార్యాలయంలో సమర్పించాలని, అర్హులైన మహిళా అభ్యర్థులను మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని, నర్సు ఉద్యోగానికి 11,916/- లు, చౌకిదార్ కు 7944/- ల వేతనం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యోగ ప్రకటనను ఎలాంటి కారణాలు తెలుపకుండా రద్దు చేసే పూర్తి అధికారం జిల్లా కలెక్టర్, హనుమకొండ కి కలదని జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి పేర్కొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ అడ్వెంచర్ శిబిరానికి వాలంటీర్ల ఎంపిక

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్) :**

నవంబర్ 18 నుండి 27 వరకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రంలో లోని ధర్మశాలలో నిర్వహించే జాతీయ అడ్వెంచర్ క్యాంపు కు వాలంటీర్ల ఎంపిక కాకతీయ విశ్వవిద్యాలయంలోని ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం. నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ ఎంపిక కార్యక్రమానికి విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ కళాశాలకు చెందిన 150 మంది ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఎంపికలో భాగంగా శరీర దృఢత్వం పరీక్షలు, రెండు కిలోమీటర్ల రన్నింగ్ తో పాటు హిందీ,ఇంగ్లీష్ లో భాష పరిజ్ఞానం పరిశీలించి ఎంపిక చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నుంచి కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి ఐదుగురు అమ్మాయిలు, ఐదుగురు అబ్బాయిలను ఎంపిక చేసినట్లు తెలిపారు.

## శ్రీకాకుళం జిల్లాల్లో డీఐజీ ఆకస్మిక తనిఖీలు

### వార్షిక తనిఖీల్లోనే భాగమేనని వెల్లడి

**అమరావతి, అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

వార్షిక తనిఖీల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో పలు పోలీస్ స్టేషన్లను విశాఖ డీఐజీ గోపీనాథ్ జెట్టి తనిఖీలు చేశారు. పీఎస్ లలో కేసుల పురోగతి, సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్షన్ చేసామని చెప్పారు. ప్రాపర్టీ అఫెన్సస్ ఎక్కువగా ఉన్నాయని.. వాటిలో పురోగతి ఆశించిన మేర లేదని చెప్పారు. పోక్సో చట్టాలపై విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మిగతా శాఖలతో కలిసి మరింత అవగాహన కల్పిస్తామని చెప్పారు. సైబర్ క్రైం పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్న ఆయన.. సోషల్ మీడియా పోస్టులపై నిఘా పెడతామని చెప్పారు. ఫేక్ ఐడీలతో ఇతరులకు ఇబ్బంది కలిగించే పోస్టులు పెడితే చర్యలు తప్పవన్నారు. గంజాయి రవాణాపై గట్టి నిఘా పెట్టామని.. వినియోగం పైనా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. అధిక వడ్డీలకు ఆశపడి ఫేక్ వాట్సాప్ మెసేజ్ లు, మెయిల్స్ నమ్మవద్దన్నారు. ఉత్తరాంధ్రలో మావోయిస్టు ప్రాబల్యం లేదని తెలిపారు. ఈ ప్రాంతానికి చెందిన వారు మావోయిస్టు ఉద్యమంలో ఉంటే బేషరతుగా లొంగిపోవాలని ఇప్పటికే పిలుపునిచ్చామని వివరించారు.

## ఘన్పూర్ పోలీస్ స్టేషన్, ఏసీపీ కార్యాలయంను సందర్శించిన సి.పి






**జై భీమ్ న్యూస్ (జనగాం) :**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని ఘనపూర్ పోలీస్ స్టేషన్ పాటు ఎ.సి.పి కార్యాలయమును సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తోలిసారిగా వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహి స్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకొవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలిసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట వెస్ట్ జోన్ డి.సి.పి రాజ మహేంద్ర నాయక్, ఏ.సీ.పీ భీం శర్మ, ఘన్పూర్ ఇన్స్ స్పెక్టర్ వేణు తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పురావస్తు పరిశోధనశాలను సందర్శించిన వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య





**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

వరంగల్ జిల్లా పురావస్తు పరిశోధన, ప్రదర్శనశాలను గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. అక్కడ ఉన్న శిలాశాసనాలు, విగ్రహాలు, శిల్పకళా సంపదను ఎంపీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎం.పీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ చరిత్ర, కాకతీయుల సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ప్రాంతపు వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎం.పీ అన్నారు. జిల్లా పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సంరక్షణా పనుల గురించి ఎం.పీ ఆరా తీశారు. పురాతన శిల్పకళ, కాకతీయ శిలాశాసనాలు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తున్నాయని, వీటి సంరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని ఎం.పీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. జిల్లా పురావస్తు అధికారులు ఎం.పీ కి వివిధ శిల్ప సంపద, ప్రాచీన నాణేలు, శాసనాల చారిత్రక నేపథ్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీజీపీ కార్యాలయం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

గోరక్ష సభ్యుడు సోనూసింగ్‌పై బుధవారం జరిగిన కాల్పులను నిరసిస్తూ బీజేపీ కార్యకర్తలు ఆందోళనకు పిలుపునిచ్చారు. దీంతో డీజీపీ ఆఫీసు వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. జరిగిన సోనూ సింగ్ పై కాల్పులను నిరసిస్తూ ధర్నాకు దిగారు. పోలీసులు వారిని అడ్డుకోవడంతో అక్కడ టెన్షన్ వాతావరణం నెలకొంది. పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ లకు తరలిస్తున్నారు. దశలవారీగా వస్తున్న బీజేపీ సభ్యులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. డీజీపీ ఆఫీసులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్‌రావు చేరుకున్నారు. గోరక్షకు కాల్పుల అంశంపై డీజీపీకి మెమొరాండం ఇచ్చారు. అటు కార్యాలయం వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రవీంద్ర భారతి, అసెంబ్లీ ఏరియాల్లో భారీగా పోలీసులు మోహరించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# సామాజిక తెలంగాణకు దిక్సూచి కవిత

**తెలంగాణ రాజకీయాలు సరికొత్త మలుపు తిరుగుతున్నాయి**

**ఇది ఈ రాష్ట్రానికి మంచి మలుపే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు**

**కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ... సామాజిక తెలంగాణ కాకపోతే ఎం లాభం? అని మేధావులు ప్రశ్నిస్తున్నారు**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో సునామి సృష్టించిన తెలంగాణ జాగృతి అధ్యక్షులు కల్వకుంట్ల కవిత. సామాజిక తెలంగాణకు దిక్సూచి కవిత అంటే అవును అని చెప్పక తప్పదు. కవిత పుట్టింది సంపన్న కుటుంబం అయినప్పటికీ ఆమె మనస్సు, ఆత్మ బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసమే పరితపిస్తుంది అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఆమె అన్ని వర్గాలను కలుపుకొని వేస్తున్న ఒక్కొక్క అడుగు సబ్బండ వర్గాలకు మేలు చేసే దశగా ఉందని విశ్లేషకులు, మేధావులు భావిస్తున్నారు. కేసీఆర్ విమలక్క వంటి అభ్యుదయవాదుల్ని, తెలంగాణ ఉద్యమకారుల్ని, బహుజన గొంతులను దూరం పెట్టాడో%ా% ఇప్పుడు కవిత అందరినీ కలుస్తోంది. కేసీఆర్ దూరం పెట్టిన చాలామందితో కవిత మాట్లాడుతోంది%ా% మద్దతు అడుగుతోంది. తను ఎంచుకున్న బహుజన ఎజెండాకు తగినట్టుగా%ా% తెలంగాణలో బహుజన నేతలుగా, గాయకులుగా, రచయితలుగా, మేధావులుగా, యాక్టివిస్టులుగా ఉన్న వారందరినీ కలుపుకుని పోతోంది%ా %ఈ మధ్య కాలంలో జాగృతి కార్యవర్గాన్ని కూర్పు చేస్తూ బహుజనులకు పెద్ద పీట వేసింది%ా% తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎస్టీ నేత రూప్ సింగ్ నాయక్‌ను నియమించింది%ా %80 శాతం దాకా బడుగు బలహీన వర్గాలకే పదవులు ఇచ్చి, సమాన అవకాశాలు కల్పించి సామాజిక తెలంగాణ విధానాన్ని అమలు చేసి కేసీఆర్ ఫోటోను జాగృతి లోగో నుండి తొలగించడం మేధావుల్లో చర్చనీయ అంశంగా మారి వివిధ రాజకీయ పార్టీలకు, తెలంగాణ ప్రజానీకానికి చెంపపెట్టుగా చూపెట్టింది కవిత. సామాజిక తెలంగాణ అందరిదీ నినాదం అయితే కవిత గారిది కార్యాచరణ విధానం అని ఈ జాగృతి కమిటీ ద్వారా నిరూపించింది.. ఇప్పటికే ప్రకటించిన జాగృతి జనం బాట ఈ నెల 25 నుండి జిల్లా పర్యటనల్లో భాగంగా ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకోవాలనే ఆలోచనతో మేధావులు, కవులు, కళాకారులు, వివిధ రంగాల నిపుణులతో సమావేశాలు ఏర్పాటు చేస్తోంది. %13 మార్చి 1978 లో కరీంనగర్ లో కేసీఆర్ – శోభమ్మలకు జన్మించింది చిన్నప్పుడు అమ్మమ్మ వాళ్ల ఇంటి దగ్గర 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టాల్ని గర్ల్స్ హైస్కూల్లో చదువుకుంది. గౌతమి కళాశాలలో ఎంపీసీ ఇంటర్మీడియట్ చదివి, విజ్ఞానజ్యోతి కళాశాలలో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. ఉన్నత విద్యాభ్యాసం కొరకు అమెరికాకు వెళ్లి మాస్టర్ విద్యను పూర్తి చేసుకుంది అక్కడే మంచి ఉద్యోగ అవకాశాలు కూడా లభించాయి లభించాయి కవితకు. చదువు, చదువు తర్వాత మంచి ఉద్యోగం లభించడంతో అమెరికాలనే స్థిర నివాసం ఉండాలి అని అనుకుంది. అలా ఉద్యోగం చేస్తూ ఒకసారి ఇండియాకు వచ్చింది, అదే సమయంలో నిజామాబాద్ జిల్లా కు చెందిన దేవనపల్లి అనిల్ రావుతో కవిత వివాహం పెద్దల సమక్షంలో జరిగింది. పెళ్లి అయినా తర్వాత అమెరికాకు వెళ్లి ఇద్దరు కూడా ఉన్నతమైన ఉద్యోగంలో స్థిరపడి పోయారు. ఇలా సంసార జీవితంలో ఉన్న కవిత అనిల్ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు జన్మించారు పెద్ద బాబు ఆదిత్య, చిన్న బాబు ఆర్యా. ఇలా సాఫీగా సాగుతున్న జీవన ప్రయాణంలో అనుకోకుండా 2003లో కవిత కు అమెరికాలో పెద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆ రోడ్డు ప్రమాదంలో కవిత తీవ్రంగా గాయపడింది. కొన్నాళపాటు బెడ్ కే పరిమితం అయింది. అదే సమయంలో తెలంగాణలో 2003 ఎంత కీలకమంటే తెలంగాణ ఉద్యమం ఊపందుకుంటున్న వేళ తండ్రి కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా బాధ్యతలు స్వీకరించి, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలు ఊదుకుంటూ, తెలంగాణ ప్రజానీకాన్ని ఉద్యమ వైపు నడిపిస్తున్న సమయం. అలాంటి సమయంలోనే కవిత యాక్సిడెంట్ అయ్యి బెడ్ కే పరిమితం అయ్యి ఇటు తల్లిదండ్రులు పూర్తిగా అక్కడికి వెళ్ళాలేక, ఇక్కడ ఉద్యమాన్ని వదులలేక సతమతం అవుతున్న కవిత. ఇలా జరుతున్న క్రమంలో కేసీఆర్ కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకొని ప్రయాణం చేస్తున్న సందర్భంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేక పోయింది అని 2006 లో కేసీఆర్ మొదటిసారి తన పదవికి రాజీనామా చేసాడు ఇది చాలా కీలకమైన సమయం. అప్పటికి ఉమ్మడి రాష్టంలో వైస్ రాజశేఖరరెడ్డి హవా కొనసాగుతుంది. ఇదే సమయంలో రోడ్డు ప్రమాదం నుండి కోలుకున్న కవిత ఇండియాకు వచ్చింది ఈ లాంటి కష్ట సమయంలో తెరాస పార్టీకి, కేసీఆర్ కు అండదండగా, చేదోడు వాదోడుగా తోడుగా నిలబడాలి అని దృఢ సంకల్పంతో ఉప ఎన్నికల్లో ప్రచారం చేసి, కొన్ని బాధ్యతలను కూడా తన భుజస్కందాల మీద వేసుకొని కేసీఆర్ విజయం సాధించడంలో కవిత పాత్ర మరిచిపోలేనిది. ఈ ఎన్నిక పూర్తి ఐన తర్వాత తిరిగి కవిత అమెరికాకు వెళ్ళింది, కానీ ఎప్పుడు ఉద్యమం, ఉద్యమ నేపథ్యం, తెలంగాణ మాత్రమే కవిత కు ఎప్పటికి గుర్తొస్తుండేవి. ఇక ఈ ఉద్యోగాలు అనవసరం వెళ్ళాలి తిరిగి తెలంగాణకు చేరుకోవాలి, మన గడ్డ మీద ఉద్యమానికి ఊపిరి పొయ్యాలి, ఉద్యమంలో పాల్గొనాలి ప్రత్యేక తెలంగాణ రాష్ట కళను సాకారం చేసుకోవాలి అనే దృఢ సంకల్పంతోటి కవిత,అనిల్ దంపతులు ఇద్దరు వాళ్ళ ఉద్యోగాలకు ఫుల్ స్టాప్ పెట్టి తిరిగి హైదరాబాద్ కి చేరుకోవడం జరిగింది. 2007 లో తెలంగాణ జాగృతిని స్థాపించి ఉద్యమానికి నినాదాలు మాత్రమే కాదు, పోరాటం మాత్రమే కాదు, సాంస్కృతిక నేపథ్యం కూడా ముఖ్యమే సాంస్కృతి భాష పరిరక్షణ కూడా ముఖ్యమే అని చెప్పి తెలంగాణ జాగృతి ద్వారా ముఖ్యంగా బతుకమ్మ ద్వారా అందరిలోనూ ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. ఇక ఈ క్రమంలోనే వంట వార్పు, సాగరహారం,సకలజనుల సమ్మె, ధూమ్ దాం,ఇలా రకరకాల కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ ఉద్యమ స్వరాన్ని వినిపించారు కల్వకుంట్ల కవిత. తెలంగాణ గడ్డపై పూచిన తంగేడు పువ్వు కవిత, నిస్తేతంగా ఉన్న యువకులను మహిళలను తెలంగాణ ఉద్యమం వైపు నడిపించిన జాగృతి కవిత. తీరొక్క పువ్వులు పేర్చి బతుకమ్మలుగా గూర్చి ఆ బతుకమ్మలనే ఉద్యమానికి వారధిగా చేర్చిన తెలంగాణ బొడ్డెమ్మ కవిత. ఉద్యమాల గడ్డపై ప్రాణం వద్దేందుకు సిద్ధమైన తండ్రి కి కంటికి రెప్పయ్ దిక్కుతోచని ఉద్యమకారులకు తానే దిక్కై ఉద్యమం తీరాలను చేరాక ప్రజా సేవకు అంకితమై తెలంగాణ మహిళా శక్తి కి అన్నింటా తానై అంతటా తనై కనిపించే ఆమె కల్వకుంట్ల కవిత. కేసీఆర్ సారథ్యంలో ఉవ్వెత్తిన ఎగిసి పడ్డ తెలంగాణ ఉద్యమంలో తాను కూడా భాగస్వామి అయి 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్ర కళ సాకారం కావడానికి కేసీఆర్ కు చేదోడు వాదోడుగా ఉన్న వైనాన్ని మనం చూడవచ్చు. కవిత 2014 లో నిజామాబాద్ ఎంపీ గా పోటీ చేసి దాదాపు లక్షన్నర పై చిల్కు ఓట్ల మెజారిటీతో విజయం సాధించి పార్లమెంటులో తెలంగాణ గలాన్ని వినిపించారు, తెలంగాణ మహిళా శక్తి ఏంటో చూపించే ప్రయత్నం చేశారు బెస్ట్ పార్లమెంటన్ అవార్డు పొందినారు కల్వకుంట్ల కవిత. 2019 ఎన్నికల్లో రెండవసారి నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసినప్పుడు కవితపై అనేక కుట్రలు జరిగాయి. నిజాంబాద్ లో ఉన్న ఎమ్మెల్యేలు ఎవరు కూడా కవిత కోసం, కవిత గెలుపు కోసం పనిచేయకుండా కవిత ఓటమికి కారణం అయ్యారు. ఆ తర్వాత కొంతకాలం పాటు స్తబ్దతగా ఉండి, ఎమ్మెల్సీగా అవకాశం వస్తే పోటీ చేసి విజయం సాధించారు.. కవిత టిఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీగా కొనసాగుతున్న సందర్భంలో అనేక విషయాలపై చర్చిస్తూ సామాజిక తెలంగాణ ధ్యేయంగా పనిచేస్తూ వస్తున్నారు అయితే ఇదంతా చూస్తూన్న కొంతమంది టిఆర్ఎస్ నాయకులకు తలనొప్పిగా మారింది. కవిత ఉన్నది ఉన్నట్టుగా ముక్కు సూటిగా మాట్లాడే నైజం కలిగిన స్వభావం. ఈ స్వభావం కొంతమంది టిఆర్ఎస్ నాయకులకు నచ్చలేదు. కొంతమంది వ్యక్తులు తమ స్వార్థం కోసం, కొంతమంది వ్యక్తులు తమ పంతం నెగ్గించుకోవాలనే ఆలోచనతో కెసిఆర్ చేతిలో ఉండే పవర్ ను అంతా తమ చేతిలో ఉండాలని అనుకున్న వాళ్లు కవిత గారిపై రకరకాల ఆరోపణలు చేస్తూ, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాలు పడుతుంది అని చెప్పి టిఆర్ఎస్ పార్టీ నుండి కవిత గారిని సస్పెన్షన్ చేయించినారు. కవిత కూడా ఎమ్మెల్సీ పదవికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి తాను నిర్మాణం చేసుకున్న జాగృతి సంస్థ ద్వారా అనేక విషయాలపై, ప్రజా సమస్యలపై పోరాడుతూ, సామాజిక తెలంగాణ ధ్యేయంగానే పనిచేస్తూ వస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లేయర్స్ ఉన్నాయో కవిత గారి జీవిత ప్రస్థానంలో కూడా ఒక ఉద్వేగం, ఒక ఉద్యమం, బాధ,నొప్పి అన్ని రకాల లేయర్స్ ను కవిత జీవితంలో చూడవచ్చు. ఎందుకంటే తెలంగాణ ఉద్యమానికి, కవితకు విడదీయరా అని పేగు బంధం ఉంది. కవిత గారి పోరాట తత్వాన్ని చూసినట్లయితే ఎక్కడ కూడా వెనుకడుగు వెయ్యకుండా దీరవనిత వలె ముందుకు దూసుకెళ్లింది అని చెప్పడంలో ఏ మాత్రం హాస్యపదం లేదు.చిన్న రాష్ట్రాల తోటే అభివృద్ధి జరుగుతుంది అని చెప్పిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అసెంబ్లీలో పెట్టించుట కొరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అనేక పోరాటాలు చేసి 48 గంటల దీక్ష చేసి అంబేద్కర్ విగ్రహాన్ని అసెంబ్లీలో పెట్టించిన ఘనత కల్వకుంట్ల కవితకే సొంతం. మహిళల విషయాలు మహిళలే మాట్లాడాలే, పిల్లల విషయాలు పిల్లలే మాట్లాడాలే, ఎస్సీల విషయాలు ఎస్సీలే మాట్లాడాలే, ఎస్టీల విషయాలు ఎస్టీలే మాట్లాడాలే, బీసీల విషయాలు బీసీలే మాట్లాడాలే అంటే సమస్యలు ఎప్పుడు కూడా పరిష్కారం కావు, సామాజిక స్పృహ ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి సమాజంలో జరిగే సమస్యల పరిష్కారం కావాలని కోరుకునే ప్రజాస్వామ్య భావాలు కలిగిన వ్యక్తి కల్వకుంట్ల కవిత.భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీలకు రక్షణ ఉన్నప్పటికీ, మహిళలకు, బీసీలకు రక్షణ లేదు. అందుకోసం మహిళల హక్కులను సాధించుకునేందుకు, మహిళల కోసం ఢిల్లీలో దీక్ష చేసి మహిళలకు 33% రిజర్వేషన్లు సాధించిన చరిత్ర కల్వకుంట్ల కవితది.బీసీలలో ఉన్న 112 కులాల రిజర్వేషన్ల కొరకు గత రెండు సంవత్సరాల కాలం నుండి అనేక విధాలుగా పోరాటాలు చేస్తూ, ఈ మధ్యకాలంలో 72 గంటల దీక్షను ఇందిరా పార్కులో బీసీల కోసం కవిత పోరాటం మర్చిపోలేనిది.టిఆర్ఎస్ ప్రభుత్వంలో కవిత ఉన్నప్పుడు అనేక విషయాలను ఇంటర్నల్ గా లేవనెత్తి వాటి అమలు కోసం నిత్యం పనిచేసిన విధానం కూడా మనం చూడవచ్చు.2023 ఆగస్టులో యునైటెడ్ పూలే ఫ్రెంట్ ఏర్పాటుచేసి బీసీల కొరకు అన్ని లేయర్స్ లో కవిత పోరాటం చేస్తూనే ఉంది. కవిత ఇండిపెండెంట్ ఫోర్సుగా బలంగా ఇప్పుడు జాగృతి జనం బాట అనే కార్యక్రమం పేరుతో ప్రజాయాత్రకు శ్రీకారం చుట్టారు. ప్రజలను ప్రత్యక్షంగా కలుస్తూ, ప్రజా సమస్యలు నేరుగా తెలుసుకుంటూ వారి సమస్యల పరిష్కార మార్గాన్ని చూపెట్టేందుకు కవిత జనంలోకి బయలుదేరుతున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంతంలో అలజడి బతుకు చిత్రాన్ని, మోయలేని భారాన్ని కవితకు విన్నమించేందుకు తెలంగాణ ప్రజానీకం కవిత కోసం ఏదిరి చూస్తుంది.తెలంగాణ సమాజంలో ఉండే బుద్ధి జీవులు, జ్ఞానవంతులు, మేధావులు, ఉద్యమకారులు, అన్ని రకాల వర్గాలకు చెందిన ప్రజలు కవిత సామాజిక తెలంగాణ ధ్యేయంగా రాజకీయ పార్టీకి పురుడు పోస్తే ఆ పార్టీకి ఆదరణ, మద్దతు ఇవ్వడానికి గుసగుసలాడుతున్నారు.



**వ్యాస కర్త, డాక్టర్ పర్లపల్లి శ్రీశైలం**
MA, M.Ed, MSc(Psy)Ph.D
కాకతీయ విశ్వవిద్యాలయం,
హన్మకొండ, 9618473996.

# నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ






**మహబూబాబాద్ జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఈ రోజు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా క్రైమ్ మీటింగ్ ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా పరిధిలోని అన్ని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా వ్యాప్తంగా నమోదైన క్రిమినల్ కేసుల దర్యాప్తు పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, మహిళా భద్రత, సైబర్ నేరాలు, అక్రమ రవాణాలు, గంజాయి నియంత్రణ చర్యలు, మరియు ప్రజా శాంతి భద్రత అంశాలపై సమగ్రంగా చర్చించారు. ప్రతి అధికారి నుండి వారి పరిధిలోని కేసుల వివరాలు తెలుసుకొని, దర్యాప్తు వేగవంతం చేయాలని, న్యాయం జరుగేలా ప్రతి కేసును శాస్త్రీయ ఆధారాలతో పూర్తి చేయాలని ఎస్పీ ఆదేశించారు. అలాగే, చట్టం అమలు పరంగా కఠినంగా ఉండడమే కాకుండా, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ఇటీవల జిల్లాలో రైతుల కోసం నిర్వహించిన యూరియా పంపిణీ కార్యక్రమం విజయవంతంగా, ప్రశాంతంగా జరిగేలా కృషి చేసిన పోలీస్ అధికారులకు మెమెంటో మరియు శాలువా కప్పి ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినందనలు పోలీస్ స్టేషన్ లో ఉన్న ప్రతిఒక్కరికి వర్తిస్తుందని అన్నారు.ఈ సందర్భంలో విధుల్లో క్రమశిక్షణ, సమన్వయం, నిబద్ధతతో పాల్గొన్న అధికారుల పాత్రను ప్రశంసిస్తూ, మహబూబాబాద్ జిల్లా పోలీస్‌కు రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనంగా డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, మరియు వివిధ యూనిట్‌ల ఇన్‌చార్జ్ అధికారులు పాల్గొన్నారు.

# కే.యూ విద్యార్థుల వసతి గృహాల ప్రవేశాల కొరకు ఆహ్వానం

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ వసతి గృహ లలో ప్రవేశాల కొరకు విద్యార్థులు ఆన్లైన్‌లో https://kucolleges.co.in/hostels/new-admissionలో నియమిత ఫీజు చెల్లించి, అప్లికేషన్ డౌన్ లోడ్ చేసుకొని, రశీద్ జత చేసి, పేర్లు నమోదు చేసుకోవాలి అని, దీనితో పాటు సంబందిత విభాగ అధిపతి ద్వార కాలేజీ అలోట్మెంట్ ఫారం, హాస్టల్ అడ్మిషన్ రశీద్, ప్రిన్సిపాల్ ఆఫీస్ నుంచి అడ్మిషన్ రశీద్, ఆదాయ ధ్రువికరణ పత్రం, ఆదార్ కార్డు, క్యాస్ట్ సర్టిఫికేట్, రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటో లు,జత చేసి పురుషులు న్యూ పి.జి.హాస్టల్, మహిళలు పద్మాక్షి హాస్టల్ లో సమర్పించి వసతి గృహం లో రూమ్ లు పొందవచ్చు అని తెలుపుతూ,విశ్వవిద్యాలయ వసతి గృహ సంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పోచారం కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించాం : సీపీ సుధీర్‌బాబు

**హైదరాబాద్, అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన కాల్పుల కేసును 12 గంటల్లోనే ఛేదించామని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. యమ్నంపేట్ వద్ద అక్టోబర్ 22న సాయంత్రం కాల్పుల్లో గో రక్షక్ కార్యకర్త బిద్ల ప్రసాంత్ అలియాస్ సోను సింగ్ తీవ్రంగా గాయపడ్డారన్నారు. గో రక్షక్ దళ్ కార్యకర్త ప్రశాంత్‌పై కాల్పులు జరిపిన నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. ప్రధాన నిందితుడు ఏ1 మొహమ్మద్ ఇబ్రాహీం ఖురేషీని అరెస్టు చేశామని... అలాగే సహ నిందితులు ఏ3 కురువ శ్రీనివాస్, ఏ4 హసన్ బిన్ మోసిన్‌లను అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. మరో నిందితుడు ఏ2 హనీఫ్ ఖురేషీ పరారీలో ఉన్నాడన్నారు. ఇబ్రాహీం.. పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. గోవుల అక్రమ రవాణా బయటపెట్టాడని ప్రశాంత్‌పై నిందితులు కక్ష పెట్టుకున్నారన్నారు. నిందితుడు ఇబ్రాహీం, బాధితుడు సోను సింగ్‌కు గతంలో పరిచయం ఉందని చెప్పారు. దీనిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. ఇబ్రాహీం 12 సంవత్సరాలుగా పశువుల రవాణా వ్యాపారం చేస్తున్నాడని.. ప్రశాంత్ గతంలో 6 సార్లు పశువుల అక్రమ రవాణా అడ్డుకున్నాడని తెలిపారు. దాంతో ఇబ్రాహీంకు 1 కోటి రూపాయల నష్టం వచ్చిందన్నారు. ఈ క్రమంలో సోనూ సింగ్ అలియాస్ ప్రశాంత్‌పై ఇబ్రాహీం కక్ష పెంచుకున్నాడన్నారు సీపీ. పశువులను రవాణా చేసుకోవాలంటే 5 లక్షలు ఇవ్వాలని ప్రశాంత్ డిమాండ్ చేశాడని నిందితులు చెబుతున్నారని.. దీనిపై అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నామని రాచకొండ సీపీ తెలిపారు. నిందితుడు శ్రీనివాస్.. సెటిల్ చేసుకుందాం, మాట్లాడుకుందామని చెప్పి ప్రశాంత్‌ను స్పాట్‌కు రప్పించాడని... మాట్లాడుకుందామని పిలిచి ఫైరింగ్ చేసి పారిపోయారన్నారు. పిస్టల్‌ను ఛత్తీస్‌గఢ్‌లో కొనుగోలు చేసినట్టు తమ దర్యాప్తులో తేలిందన్నారు. నిందితులు వాడిన వెహికల్ సీజ్ చేశామని... ఒక పిస్టల్, మూడు సెల్ ఫోన్స్ సీజ్ చేశామని తెలిపారు. ప్రస్తుతం ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు. ఈ ఏడాది రాచకొండ కమిషనరేట్ పరిధిలో 5110 పశువుల్ని ఇప్పటి వరకు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సంవత్సరం పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు.

# భారీ వర్షాలపై సీఎం టెలికాన్ఫరెన్స్

## ప్రత్యేక నిధుల విడుదలకు ఆదేశాలు జారీ

**అమరావతి, అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో వర్ష ప్రభావ పరిస్థితులపై సీఎం నారా చంద్రబాబునాయుడు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. తాజాగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై దుబాయ్ నుంచి అధికారులతో మరోమారు సీఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, సీఎస్, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో మాట్లాడారు. వర్ష ప్రభావిత నెల్లూరు, ప్రకాశం, కడప, తిరుపతి, అన్నమయ్య జిల్లాల పరిస్థితిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు రూ.2 కోట్ల చొప్పున, మిగతా వర్ష ప్రభావిత జిల్లాలకు రూ.1 కోటి చొప్పున అత్యవసర నిధుల మంజూరుకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపాలని సూచనలు చేశారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. రెవెన్యూ, డిజాస్టర్, పోలీస్, ఇరిగేషన్, మున్సిపల్, ఆర్ అండ్ బి విద్యుత్ శాఖలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు సీఎం. లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రిలీఫ్ కేంద్రాల్లో బాధితులకు నాణ్యమైన ఆహారం, పిల్లలకు పాలు అందించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు దక్షిణ కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు సీఎంకు కలెక్టర్లు వివరించారు. కాలువ, చెరువు గట్లకు గండ్లు పడకుండా బలహీనంగా ఉన్న చోట్ల పటిష్ట పరచాలని.. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. పంట నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు.

# ఎక్కడ చూసినా చెత్త,మురుగునీటి తో నిండిపోయిన మహాదేవపుర



**మహాదేవపూర ( బెంగళూరు) జై భీమ్ న్యూస్ :**

ఎక్కడ చూసినా చెత్త.. చెత్త.. మురుగు నీరు రోడ్లపై చేరుకుని తీవ్ర ఇబ్బందులు మహాదేవపుర నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బెంగళూరు తూర్పు కార్పొరేషన్ పరిధిలోని మహదేవపుర నియోజకవర్గంలోని దొడ్డ కన్నెల్లి కాలనీలో రోడ్డు మరియు మురుగునీటి పారుదల వ్యవస్థ లేదు. రోడ్డు పక్కన చెత్త తీవ్ర సమస్యగా మారింది మరియు దుర్వాసన కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందే భయం ఉంది, పందుల బెడద కూడా ఉంది లాయర్ విక్రమ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గ్రేటర్ బెంగళూరు కమిషనర్ అధికారులు మరియు ఉప ముఖ్యమంత్రి ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలి. మరియు సమస్యను త్వరగా పరిష్కరించాలి అని ఆయన డిమాండ్ చేశారు.

# గన్నేరవరం పోలీస్ స్టేషన్‌పై ఆకస్మిక తనిఖీ ౦ సీసీటీఎన్ఎస్ వినియోగం, పెండింగ్ కేసులపై సీపీ గౌష్ ఆలం ఆదేశాలు

**కరీంనగర్ జై భీమ్ న్యూస్**



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ గురువారం గన్నేరవరం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, ఆవరణలో ఉన్న స్వాధీనం వాహనాలు, రికార్డుల నిర్వహణను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ అధికారులకు పలు సూచనలు చేశారు. సీసీటీఎన్ఎస్ 2.0, ఈ-సమన్లు, టీఎస్‌కాప్, ఈ-సాక్ష్య వంటి డిజిటల్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి పట్టు సాధించి వాటిని రోజువారీ విధుల్లో విస్తృతంగా వినియోగించాలని సూచించారు. అలాగే ఎఫ్ఐఆర్ ఇండెక్స్, పెండింగ్ కేసుల పురోగతిని సమీక్షించి, వాటిని త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టి, స్టేషన్ పరిధి గ్రామాలను సెక్టార్లుగా విభజించి బాధ్యతలను స్పష్టంగా కేటాయించాలన్నారు. కొత్తగా నియమితులైన కానిస్టేబుళ్లు సీనియర్ అధికారుల మార్గదర్శకత్వంలో విధి నిర్వహణ పద్ధతులు నేర్చుకోవాలని, అలాగే రౌడీషీటర్లు, హిస్టరీషీటర్ల కదలికలపై నిఘా మెరుగు పరచాలని సూచించారు. ఈ తనిఖీలో ఎస్సై నరేందర్ రెడ్డి సహా స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కే.యూ లో ప్రజాకవి కాళోజి నారాయణరావు తొమ్మిదవ స్మారక ఉపన్యాసం

**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ యూనివర్సిటీ సెనెట్ హాల్ లో శుక్రవారం, 11.00 గంటలకు "ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజి నారాయణ రావు 9వ స్మారక ఉపన్యాస కార్య క్రమంలో పాల్గొనాలని కోరుతూ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామ చంద్రం సర్కులర్ విడుదల చేశారు.

# అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల)గా బాధ్యతలు స్వీకరించిన గరిమా అగ్రవాల్

**ఇంచార్జి కలెక్టర్‌గా సైతం**

**సెలవులో వెళ్లిన కలెక్టర్ ఎం హరిత**

**రాజన్న సిరిసిల్లా జిల్లా జై భీమ్ న్యూస్**



జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయానికి అదనపు కలెక్టర్ చేరుకోగా, అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్ పుష్ప గుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తన ఛాంబర్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. కలెక్టర్ ఎం. హరిత సెలవుపై వెళ్లగా, ఇంచార్జి కలెక్టర్ గా సైతం గరిమా అగ్రవాల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు జిల్లా అధికారులు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతమైన వాస్తు కళ గల చారిత్రాత్మక దేవాలయం వేయి స్తంభాల గుడి









**ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్, పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

వరంగల్ లోని కాకతీయుల కళా సంపదను వీక్షంచడానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్ కు విచ్చేసినారు . ఈ సందర్భంగా గురువారం ఎన్పీడీసియల్ సీ.ఎం.డీ కర్నాటి వరుణ్ రెడ్డి , వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ , హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ , వరంగల్ కలెక్టర్ సత్య శారదా, జీడబ్ల్యుయంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి పుష్ప గుచ్ఛము తో ఆహ్వానం పలికారు. మొదటగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్లు హన్మకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించారు. పూజారులు మహా రుద్రాభిషేకం రుద్రేశ్వర స్వామివారికి జరిపించి , వేద పండితులచే ఆశీర్వచనం జరిపించారు. కాకతీయుల కళ చతురతను చూసి అబ్బురపడ్డారు. చైర్మన్లు ఇరువురు మాట్లాడుతూ కాకతీయుల సామ్రాజ కళాపిపాసాకు , శిల్పుల పనితనానికి మచ్చుతునకగా భావితరాలకు నిలుస్తుందని పేర్కొన్నారు. ఇంతటి ప్రసిద్ధి గల కాకతీయుల వంశానికి చెందిన వేయి స్తంభాల గుడిని దర్శించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. అనంతరం భద్రకాళి భవాని మాత ఆలయాన్ని దర్శించుకున్నారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు పూర్ణకుంభ తో స్వాగతం పలికారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు ఆశీర్వచనం జరిపించారు. తదనంతరం వరంగల్ లోని ప్రసిద్ధి చెందిన ఓరుగల్లు కోటలో ఉన్న కాకతీయ కీర్తితోరణాలు, ఏకశిల గుట్ట, గుండుచెరువు, ఖుష్ మహల్ ను సందర్శించారు. స్వయంభూశివాలయంలో పంచామృతం తో అభిషేకాలు నిర్వహించారు. అక్కడ ఉన్న గైడ్ సూర్య కిరణ్ వివరిస్తూ చరిత్ర ప్రకారం ఈ కోటకు మూడు ప్రాకారాలు ఉన్నాయని , ఆ ప్రాకారాల అవశేషాలు ఇప్పటికి కూడా చూడవచ్చని , మొదటి ప్రాకారం మట్టితో చేసినది దీనిని ధరణి కోట అని పిలుస్తారని వివరించారు . ఇది 20 అడుగుల ఎత్తు ఉంటుందని , రెండవ ప్రాకారములో ఉన్నది రాతి కోట గ్రానైటు రాళ్ళతో నిర్మితమైనదని గైడ్ చెప్పారు . రాతి కోటకు పెద్ద పెద్ద ఏకశిలా రాతి ద్వారాలు ఉన్నాయని , ఈ ద్వారాల ఎత్తు 30 అడుగులు ఉండి ఏకశిల నిర్మితమైనవి అని తెలిపారు . కోట ద్వారం మీద కీర్తి తోరణాలు ఉన్నాయని (పూర్ణ కుంభం వంటివి). ఈ కీర్తి తోరణాలు ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ఆధికారిక చిహ్నంగా ఉన్నాయని చెప్పారు . తదనంతరం చైర్మన్లు ఇరువురు మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర గల వరంగల్ ను సందర్శించడం సంతోషంగా ఉందని , కాకతీయులు నిర్మించిన స్మారక కట్టడాల్లో కోటలు, సరస్సులు, దేవాలయాలు, రాతి ద్వారాలు పర్యాటక ఆకర్షణగా ఉన్నాయని అన్నారు. ఎన్పీడీసియల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జీ.డబ్ల్యు.యం.సి కమిషనర్ చాహత్ బాజ్ పాయి శాలువ , మెమొంటోతో ఇరువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి . మోహన్ రావు , టి . మధుసూదన్ , సి .ప్రభాకర్ , హన్మకొండ ఎస్.ఈ పి .మధుసూదన్ రావు ,వరంగల్ ఎస్.ఈ కె .గౌతమ్ రెడ్డి ,డి.ఈ లు సాంబరెడ్డి ,మల్లికార్జున్ ,భాస్కర్ , ఏ.డి.ఈ పి.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పేరున ఎంతెంత మోసం

**నాసిరకం ఆహార పదార్థాలను లాంచనంగా వాడుతున్న నిర్వాహకులు**

**చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అడుగు ముందుకు వేయడం లేదు.**

**ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ చూపలేకపోతున్న నిర్వాహకులు, రాజకీయ నాయకులు**

**మహిళా కాంటీన్‌లలో నాణ్యత లోపం లబ్ధిదారుల ఆవేదన**

**హన్మకొండ, అక్టోబర్ 23 (జై భీమ్ న్యూస్)**

నిరుపేదలు తినే ఆహారంలో నాణ్యత లోపిస్తుంది అన్న ఆరోగ్యాలు క్షీణిస్తూ ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలుపుకునే ప్రభుత్వం జాతీయ స్థాయి నాయకురాలు ఇందిరాగాంధీ పేరు మీద కొనసాగిస్తున్న ఇందిరమ్మ క్యాంటీన్ పేద ప్రజలను నిరుపేదలను అనారోగ్యాల పాలు చేస్తుందని ఎవరు గమనించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు తక్కువ ధరలో శుభ్రమైన, పోషకాహార భోజనం అందించాలనే ఉద్దేశంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ మహిళా కాంటీన్‌లు ఇప్పుడు తమ అసలు లక్ష్యానికి దూరమవుతున్నాయి. హనుమకొండ జిల్లాలోని అనేక కాంటీన్‌లలో భోజన నాణ్యత తీవ్రంగా పడిపోవడంతో లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు కష్టపడి పని చేసే మహిళా కార్మికులు, వృద్ధులు, బడుగు వర్గాల వారు మాట్లాడుతూ ౦ భోజనంలో వంటనూనె అధికంగా ఉంది, కూరలో రుచి లేదు, బియ్యం సరిగా ఉడకట్లేదు. పాత్రలు కూడా పరిశుభ్రంగా లేవు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటీన్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వంటశాలల్లో శుభ్రత లోపం వల్ల భోజనం తినడానికి కూడా ఇబ్బంది అవుతోందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల కోసం మంచి ఉద్దేశంతో కాంటీన్‌లు ఏర్పాటు చేసింది కానీ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్ల ఆ ఉద్దేశం విఫలమవుతోంది అని ఒక మహిళా లబ్ధిదారురాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని కాంటీన్‌లలో పాత నూనెలు వాడటం, పండని కూరగాయలతో వంట చేయడం వంటి అంశాలు లబ్ధిదారుల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ ఇన్స్పెక్టర్, మున్సిపల్ అధికారులు ఈ విషయాన్ని తెలుసుకున్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తనిఖీలు చేస్తామని చెబుతారు, ఫోటోలు తీసి వెళ్ళిపోతారు%ా% కానీ పరిస్థితి మాత్రం మారడం లేదు అని స్థానికులు మండిపడ్డారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి కాంటీన్‌లలో సరైన నాణ్యతా ప్రమాణాలు పాటించేలా మున్సిపల్ అధికారులు, పౌర సరఫరా శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవలి కాలంలో ఇలాంటి ఫిర్యాదులు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారుల స్పందన ఎప్పుడు వస్తుందో, ఇందిరమ్మ కాంటీన్‌ల అసలు ఉద్దేశం తిరిగి పునరుద్ధరించబడుతుందో లేదో%ా% వేచి చూడాలి మరి!

# బాలికపై అత్యాచారం కేసులో నిందితుల అరెస్టు

**అమరావతి, అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

సాంఘిక సంక్షేమ వసతి గృహంలో బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులు పాము అజయ్‌తోపాటు అతని స్నేహితుడు కె. సత్యస్వరూప్‌ను అరెస్ట్ చేసినట్లు రాజమండ్రి సౌత్ జోన్ డీఎస్పీ భవ్య కిషోర్ వెల్లడించారు. గురువారం విలేకర్లతో ఆమె మాట్లాడుతూ.. నిందితుడు అజేయ్ ఐటీఐ చదివాడని తెలిపారు. అతడు ఉత్సవాలు, ఊరేగింపుల్లో గారడీ డాన్సులు చేస్తుంటాడని వివరించారు. నిందితుడు అజయ్‌పై ఇప్పటికే ఆలమూరు పోలీసుస్టేషన్‌లో పలు కేసులు నమోదై ఉన్నాయన్నారు. నిందితుడికి సహకరించిన సత్య స్వరూప్ రావులపాలెంలో సెలూన్ నడుపుతున్నాడని చెప్పారు. అక్టోబర్ 20వ తేది సాయంత్రం 5 గంటలకు దీపావళి వేడుకల కోసం క్రాకర్స్ కొనుక్కోవటానికి బాలిక హాస్టల్ నుంచి బయటకు వచ్చిందన్నారు. ఆ బాలికను బైక్‌పై నిందితులు రైల్వే స్టేషన్ సమీపంలోని లాడ్జిలోకి తీసుకు వెళ్లారని పేర్కొన్నారు. అనంతరం ఆ బాలికపై అజయ్ అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. ఆ తర్వాత ఆమెను హాస్టల్ వద్ద దింపి వెళ్లిపోయారని చెప్పారు. ఈ కేసులో నిందితులపై కిడ్నాప్, అత్యాచారం, పోక్సో కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ భవ్య కిషోర్ వివరించారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# రేవంత్ పాలనలో దర్జాగా సెటిల్‌మెంట్లు

**ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు**
**కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు**
**సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం**

**హైదరాబాద్, అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, అప్తుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. పారిశ్రామికవేత్త నెత్తిన గన్ను పెట్టి బెదిరించారు అని పోలీసులు వెతుకుతున్న నిందితుడిని అరెస్టు చేయొద్దంటూ మంత్రిగారి కుమార్తె ఆపితే.. స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని వెళ్ళిపోయినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రెండు మూడు రోజులపాటు తిట్టుకొని సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఇద్దరు కలిసి శాలువాలు కప్పుకుని స్వీట్లు పంచుకున్నారని మండిపడ్డారు. వాటాల పంచాయితీ, అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ ఇవన్నీ కూడా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ లెక్క మారిపోయాయన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుంటే, మంత్రులు, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇంత రాచకం కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. పరిశ్రమల యజమానులకు తుపాకీలు పెట్టినప్పుడు, వాటాల పంచాయతీతోనే మంత్రులు బజారుకెక్కినప్పుడు, సీనియర్ అధికారులు పారిపోతుంటే.. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం ఏం చేస్తున్నది? అని ప్రశ్నించారు. పోలీసులు మాత్రం గన్ ఇచ్చింది కొండా మురళి, బెదిరించింది కొండా సురేఖ, ఓఎస్‌డీ సుమంత్ అని చెప్తున్నారని, రెండు అంశాల్లో కూడా బెదిరింపులు గన్నుతో జరిగాయనేది వాస్తవం. కానీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. మా కార్యకర్తలను జైల్లో పెట్టిన పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా డీజీపీకి నిజాయితీగల పేరు ఉంటే గన్నుల బెదిరింపు వ్యవహారంలో చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ అంశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని విచారణ చేసి ఆయన అభిప్రాయాన్ని రికార్డు చేయాలని కోరారు. సుమంత్‌ను విచారించి నిజానిజాలు బయటపెట్టాలన్నారు. ఈ మొత్తం గన్నుతో గురిపెట్టిన సంఘటనలో కచ్చితంగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు 15 ఎకరాలు, కొండా సురేఖ 15 ఎకరాలు తీసుకొని మొత్తం 30 ఎకరాల భూమి పంచాయితీ పెట్టుకున్నారు మంచిరేవులలో. ఈ భూమి మొత్తం నాకు కావాలంటే, నాకు కావాలి అని మంత్రి, రేవంత్ రెడ్డి, కొండా సురేఖ కొట్లాడుతున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మొత్తం బయటపెట్టుకొని తిరిగి రాష్ట్రానికి ఏం సందేశం ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ?. గతంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుక్కలు చింపిన విస్తరులా చేస్తారు అని. మంత్రులు కాంట్రాక్టులు, కమిషన్ల వ్యవహారాన్ని ఇంటి పంచాయితీగా మార్చారు. పొంగులేటి నా టెండర్లలో తలదూర్చారని మంత్రి కూతురు స్వయంగా చెప్పింది. బెదిరింపులు, టెండర్ల రిగ్గింగు ఇంత బహిరంగంగా దేశ చరిత్రలో ఏనాడు జరగలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ చేశాను అనే మంత్రి కూతురు చెప్పినప్పుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని పిలిచి పోలీసులు విచారించరా?. ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని దక్కన్ సిమెంట్ కంపెనీ యజమానిపైన గన్ను గురిపెట్టినప్పుడు కనీసం ఉత్తమ్ కుమార్ రెడ్డిని, రోహిన్ రెడ్డిని, సుమంత్‌ను ఎవర్ని కూడా పోలీసులు విచారించలేదు. ఇంత దారుణంగా బహిరంగంగా అవినీతి అంశంపైకి వచ్చినా, బెదిరింపులు బయటపడినా బీజేపీ నేతలు స్పందించడం లేదు. తెలంగాణలో బీజేపీ-కాంగ్రెస్ జాయింట్ వెంచర్ పరిపాలన నడుస్తున్నది. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు, అమిత్ షా వంటి వాళ్ళు ఎవరు కూడా మాట్లాడడం లేదు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు కూడా మౌనంగా ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ ఏమాత్రం కాపాడలేదని మేము చెప్తున్నాం. కాంగ్రెస్ పరిపాలనలో పరిపాలన లేదు, ప్రజా పాలన లేదు. కేవలం అరాచకాలు, అవినీతి, బెదిరింపులు, కమీషన్లు, టెండర్ల రిగ్గింగ్ అన్నీ నడుస్తున్నాయి.

# శ్రీవారికి దర్శనానికి 18 గంటలు

**తిరుమల, అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

భక్తగ్రేసరుడు వేంకటేశ్వరస్వామి కొలువుదీరిన తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారి దర్శనానికి 21 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధదికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,853 మంది భక్తులు దర్శించుకోగా 22,551 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల హుండీకి రూ. 3.47 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.

# హసన్‌పర్తి మండల కేంద్రంలో ప్రమాద సూచికలపై చెట్లు, చేమలు




**ఆయుష్ ఆరోగ్య మందిరం ముందు పేరుకుపోయిన చెత్తాచెదారం**
**మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంపై వాహనదారుల ఆవేదన**
**స్థానిక కార్పొరేటర్ తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**

**హన్మకొండ జిల్లా (హసన్‌పర్తి), జై భీమ్ న్యూస్**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66వ డివిజన్ హసన్‌పర్తి మండల కేంద్రంలో రహదారులపై ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని అధికారులు గతంలో ప్రమాద సూచికల బోర్డులను ఏర్పాటు చేసినప్పటికీ, వాటి సంరక్షణలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాద సూచికల చుట్టూ చెట్లు, చేమలు పెరిగి బోర్డులు పూర్తిగా కప్పేయడంతో అవి కనపడకపోవడం వల్ల వాహనదారులు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. అంతేకాకుండా, ఆయుష్ ఆరోగ్య మందిరం ముందు పేరుకుపోయిన చెత్తాచెదారం పర్యావరణానికి ముప్పుగా మారిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు స్థానిక కార్పొరేటర్ తక్షణం స్పందించి ప్రమాద సూచికల బోర్డులను శుభ్రపరచి, కొత్త సూచికలను ఏర్పాటు చేయడంతో పాటు చెత్తను తొలగించే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



# మంత్రి ఇలాకాలో రోడ్డు ఆధ్వాన్నంగా మారిన వైనం కంకర వేశారు.. రోడ్డు మరిచారు!




**నానా అవస్థలు పడుతున్న వాహనదారులు౹**
**విద్యార్థులకూ తీవ్ర ఇబ్బందులు**

**హన్మకొండ జిల్లా, జై భీమ్ న్యూస్**

మంత్రి ఇలాకాలోనే రహదారి పరిస్థితి దయనీయంగా మారడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తి రేపుతోంది. కొద్ది రోజుల క్రితం కంకర వేసి రోడ్డు మరమ్మతులు ప్రారంభించిన అధికారులు ఆ పనిని మధ్యలోనే ఆపేయడంతో ప్రస్తుతం ఆ రహదారి పూర్తిగా దెబ్బతింది. చిన్న వర్షం పడినా గుంతలు నీటితో నిండిపోగా, ఎండలో దుమ్ము దూసుకుపోతుండటంతో వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. రెండు చక్రాల వాహనదారులు తరచుగా ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే రోడ్డుపై ప్రతిరోజూ తెలంగాణ మోడల్ జూనియర్ కాలేజ్, ఉన్నత పాఠశాల విద్యార్థులు వెళ్లివస్తుండటంతో వారికి కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు. ప్రజలు ప్రభుత్వాన్ని, మున్సిపల్ అధికారులను ప్రశ్నిస్తూ౹ "మంత్రి ఇలాకాలోనే రోడ్డు ఇలా ఉంటే, మిగతా ప్రాంతాల పరిస్థితి ఎలా ఉంటుందో?" అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారిని తక్షణమే మరమ్మతు చేసి, శాశ్వత పరిష్కారం చూపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.



# హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధమే లేదు

**ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి**

**అమరావతి, అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. కానీ చంద్రబాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదని, ఉద్యోగులను మోసం చేసి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చిన ఘనత తమదేనని అన్నారు.

# అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్

**పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధి**

**నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం**

**అమరావతి,23అక్టోబరు :**

దేశ తూర్పు తీరంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ముందుందని పూర్వోదయ పథకం ద్వారా తీరప్రాంతంలో మరింత అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు.పూర్వోదయ పథకం మరియు విశాఖపట్నం గ్రోత్ హబ్ పై గురువారం ఎపి సచివాలయంలో నీతి ఆయోగ్ సిఇఓ బివిఆర్ సుబ్రహ్మణ్యం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో సమావేశమై చర్చించారు.ఈసందర్భంగా నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో పలు ఓడరేవులు ఉన్నప్పటికీ ప్రత్యేకంగా ఒక కంటైనర్ మెగాపోర్టు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆదిశగా తగిన ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వానికి సూచించారు.అదే విధంగా రానున్న చీఫ్ సెక్రటరీల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న వినూత్న పథకాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చేందుకు వీలుగా తగిన నివేదికను సిద్ధం చేసుకోవాలని సిఎస్ విజయానంద్ కు ఆయన సూచించారు.అనంతరం విశాఖపట్నం,అమరావతి,తిరుపతి గ్రోత్ కారిడార్ల ఏర్పాటు తద్వారా జరిగే అభివృద్ధి ప్రయోజనాలపై ఆయన చర్చించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మాట్లాడుతూ విశాఖపట్నం గ్రోత్ హబ్ పనులు వేగవంతం చేసేందుకు ప్రత్యేకంగా ఒక అధికారిని ఇన్చార్జిగా నియమించడం జరుగుతుందని చెప్పారు.రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులను వేగవతంగా ముందుకు తీసుకువెళ్ళడం తోపాటు అనేక నూతన ప్రాజెక్టులు,పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా ప్రభుత్వం పెద్దఎత్తున ప్రయత్నాలు చేస్తోందని వివరించారు.కేంద్రం నుండి వివిధ ప్రాజెక్టులు,పథకాలకు సకాలంలో తగిన నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయడం జరుగుతోందని కేంద్రం నుండి తగిన నిధులు మంజూరు అయ్యేలా నీతి ఆయోగ్ సిఫార్సు చేయాలని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ సిఇఓ సుబ్రహ్మణ్యంకు విజ్ఞప్తి చేశారు. కాగా పూర్వోదయ అనేది దేశ తూర్పుతీరంలోని ఆంధ్రప్రదేశ్,ఒడిస్సా,పశ్చిమ బెంగాల్, ఝూర్ఖండ్,బీహార్ ఐదు రాష్ట్రాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఒక వినూత్న పథకం.ఇది సాంస్కృతిక వారసత్వం మరియు సహజ వనరులను ఉపయోగించుకోవడం,కొత్త మౌలిక సదుపాయాలను సృష్టించడం,ఉపాధిని సృష్టించడం మరియు స్థిరమైన ఆర్థికవృద్ధిని ప్రోత్సహించడం ద్వారా తూర్పు భారతదేశాన్ని జాతీయ పురోగతికి కీలకమైన చోదకంగా మార్చాలనే లక్ష్యంతో పూర్వోదయ పథకాన్ని చేపట్టడం జరిగింది.దీనిద్వారా పెద్దఎత్తున రహదారులు వంతెనలు,విమానాశ్రయాలు,విద్యుత్ ప్లాంట్లు వంటి ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది.ఈ ప్రాజెక్టులు ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి,పారిశ్రామికాభివృద్ధికి మరింత దోహద చేస్తాయి.అంతేగాక పూర్వోదయ విద్యా మరియు నైపుణ్య-అభివృద్ధి సంస్థలను బలోపేతం చేయడానికి ప్రాధాన్యత ఇస్తుంది.అర్హత కలిగిన శ్రామిక శక్తిని సిద్ధం చేయడానికి ఐఐటి ఇతర నైపుణ్య-శిక్షణా కేంద్రాల్లో సామర్థ్య విస్తరణ కూడా దోహదపడుతుంది. పూర్వోదయ పథకం వ్యవసాయం మరియు అనుబంధ రంగాల్లో మెరుగైన మౌలికసదుపాయాలు,ఉద్యోగ అవకాశాలు,నైపుణ్యాభివృద్ధిని పెంపొందిస్తుంది.అంతేగాక పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటుకు మద్దతు ఇవ్వడం తోపాటు పెట్టుబడులను ప్రోత్సహిస్తూ వ్యవసాయం, మత్స్య సంపద వంటి రంగాల్లో విలువ జోడింపును ప్రోత్సహిస్తుంది.సమతుల్య ప్రాంతీయ అభివృద్ధి సమ్మిళిత వృద్ధిని ప్రోత్సహిస్తుంది మరియు భారతదేశం అంతటా ఆర్థిక అసమానతలను తగ్గిస్తుంది.మెరుగైన కనెక్టివిటీ మరియు పారిశ్రామిక సామర్థం తూర్పు రాష్ట్రాలను ఎగుమతులు మరియు స్థిరమైన ఆర్థిక కార్యకలాపాలకు కేంద్రాలుగా ఉంచుతాయి. అదే విధంగా తూర్పు భారతదేశంలో స్థిరమైన అభివృద్ధి వైపు పూర్వోదయ ఒక ముఖ్యమైన ముందడుగా చెప్పవచ్చును.సమానమైన వృద్ధిని సృష్టించడం మరియు తూర్పు భారత దేశాన్ని శక్తివంతమైన ఆర్థిక శక్తి కేంద్రంగా మార్చడంలో కీలకపాత్ర పోషిస్తుంది.మౌలిక సదుపాయాలు,విద్య మరియు ఆర్థిక సాధికారతలో కొనసాగుతున్న పెట్టుబడులతో 2047 నాటికి వికసిత్ భారత్ అనగా అభివృద్ధి చెందిన భారతదేశంగా మారే ప్రయాణంలో పూర్వోదయ పథకం తూర్పు తీర ప్రాంతంలో ఒక కీలక పాత్ర పోషించనుంది. ఈసమావేశంలో నీతి ఆయోగ్ అదనపు సిఇఓ పార్థసారధి రెడ్డి,రాష్ట్ర ఆర్థిక,ప్రణాళికల శాఖల ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్,విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్,ఆర్థికశాఖ కార్యదర్శి వినయ్ చంద్,ప్రణాళికాశాఖ జెఎస్ అనంత శంకర్,నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండి జి.గణేశ్ కుమార్ పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలను బలోపేతం

**పాలనాపరమైన సంస్కరణలు**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**అమరావతి,అక్టోబర్23(జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థలను బలోపేతం చేస్తూ పాలనాపరమైన సంస్కరణలు తీసుకువచ్చామని, వాటి ఫలాలు ప్రజలకు సక్రమంగా అందించే బాధ్యత ఉద్యోగులపై ఉందని స్పష్టం చేశారు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్.. నవంబర్ 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ అభివృద్ధి అధికారులు.. డీడీవో కార్యాలయాలు ప్రారంభించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ సమావేశమయ్యారు. క్లస్టర్ విధానం రద్దు చేసి 13,351 గ్రామ పంచాయతీలను స్వతంత్ర యూనిట్లు చేయడం ద్వారా గ్రామీణులకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం చెప్పారు. పల్లెల్లో కనీస మౌలిక వసతుల కల్పనకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పంచాయతీలు, గ్రామీణాభివృద్ధికి నిధులు సమకూరుస్తున్నామని తెలిపారు. ఇక, 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు పంచాయతీలు ఆర్థిక స్వయం ప్రతిపత్తి సాధించే విధంగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు పవన్ కల్యాణ్ నిధులు సమకూర్చడంలోను, పాలనాపరమైన సంస్కరణల్లోనూ కూటమి ప్రభుత్వం ఎంతో సానుకూల దృక్పథంతో ఉందనీ× ఆ ఫలితాలు ప్రజలకు చేర్చి పల్లెల అభివృద్ధిలో ఉద్యోగులు క్రియాశీలక బాధ్యత తీసుకోవాలన్నారు. నిధుల వినియోగం, పాలన సంస్కరణల అమలుపై ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు సమీక్షలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. పల్లె పండగ 2.0 ద్వారా గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై పూర్తి ప్రణాళిక అందించాలని ఆదేశించారు.

## ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

**పజల సమస్యలపై గళమెత్తుతూనే ఉంటాం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**



**యాదగిరిగుట్ట,అక్టోబర్23(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో 19 ఏళ్ల క్రితం ఎన్జీవోగా పుట్టిన తెలంగాణ జాగృతి సంస్థ ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలతో కలిసి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీన రసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ గా ఉన్నా ప్రజల సమస్యలపై గళ మెత్తిందన్నారు. ఇకపైనా అదే వైఖరిని కంటిన్యూ చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల తరపున మాట్లాడామని, ఏం చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో తెలంగాణ జాగృతి తన గళాన్ని వినిపించిందని అన్నారు. ప్రజల తరఫున పోరాడాలంటే రాజకీయ పార్టే కానవసరం లేదన్న ఆమె.. కానీ ప్రజలు కోరుకుంటే మాత్రం తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారవచ్చని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. తెలంగాణ జాగృతి కూడా రాజకీయపార్టీగా మారడం కూడా పెద్ద విషయం కాద న్నారు. కానీ సమయం, సందర్భంగా వచ్చిన ప్పుడు జాగృతి సంస్థ కూడా రాజకీయ పార్టీగా ఆవిర్భవించవచ్చని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల వల్ల ప్రజలకు మంచి జరగాలనేది తమ సంకల్పమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే ఈ నెల 25న నిజామాబాద్ లో తెలంగాణ జాగృతి జనం బాట యాత్రను ప్రారంభించి నాలుగు నెలల పాటు నిర్విరామంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. అందరి సలహాలు, సూచనలతో యాత్రను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

## మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తాం

**బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా**

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**విజయనగరం,అక్టోబర్23(జై భీమ్ న్యూస్) :**

బంగ్లాదేశ్ నేవీ సిబ్బందికి పట్టుబడిన ఎనిమిది మంది జిల్లా మత్స్యకారుల ఘటనపై కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం ప్రకటన విడుదల చేశారు. బాధిత కుటుంబాలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన మత్స్యకారులను క్షేమంగా తీసుకువస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే విదేశాంగ శాఖ మంత్రితో సంప్రదింపులు జరిపామని పేర్కొన్నారు. బంగ్లాదేశ్ ఎంబసీతో నిరంతర సంప్రదింపులు, నిశిత పరిశీలన చేస్తున్నామని తెలిపారు. సముద్ర భద్రత, చట్టం, రక్షణ వ్యవహారాలు చూసే కోస్ట్ గార్డ్ వ్యవస్థతో ఈ సమస్యపై మాట్లాడామని రామ్మోహన్ నాయుడు లేఖలో వివరించారు. బంగ్లాదేశ్ కోస్ట్ గార్డుల చెరలో విజయనగరం జిల్లాకు చెందిన 8 మంది మత్స్యకారులు చిక్కుకున్నారు. పూసపాటిరేగ మండలం తిప్పలవలస, భోగాపురం మండలంలోని కొండ్రాజుపాలెం గ్రామాలకు చెందిన వీరు బ్రతుకుదెరువు కోసం వైజాగ్ కు వలస వెళ్లారు. సముద్రంలో చేపల వేట కొనసాగిస్తూ అక్కడే జీవనం సాగిస్తున్నారు. ఈ నెల 13న విశాఖ చేపలరేవు నుంచి మరబోటుపై సముద్రంలోకి వేటకు వెళ్లారు. ఈ నెల 14న అర్ధరాత్రి 2 గంటల సమయంలో వారు దారితప్పి బంగ్లాదేశ్ కోస్టు గార్డ్ పరిధిలోకి ప్రవేశించారు.

## గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

**తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు**

**మెల్‌బోర్న్,అక్టోబర్23(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్' నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళిక, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు.జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం, గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర జీఎస్‌డీపీ ఎక్కువ. ఏడాదిన్నరలో రూ.3.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాబోయే ఐదేళ్లలో 250 మిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం. దీనికి సంబంధించి త్వరలో నూతన పాలసీ తీసుకు రాబోతున్నాం. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్‌లో భారత్ నుంచి హైదరాబాద్‌కు మాత్రమే స్థానం దక్కింది. బయో డిజిటల్ యుగానికి కావాల్సిన అత్యుత్తమ వనరులు అందించేలా యువతను తీర్చిదిద్దుతున్నాం" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## వచ్చే మూడ్రోజుల్లో భారీ వర్షాలు

**హెచ్చరించిన వాతావరణశాఖ**

**హైదరాబాద్,అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో రాగల మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాబోయే 12గంటల్లో ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాలను ఆనుకొని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఆ తర్వాత 12గంటల్లో ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరాల మీదుగా కదిలే అవకాశం ఉందని చెప్పింది. గురువారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నా గర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయని తెలిపింది. శుక్రవారం ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పే ర్కొంది. కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. శనివారం వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు.. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నా రాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే ఛాన్స్ ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## ముంబైలో అగ్ని ప్రమాదం

**న్యూఢిల్లీ, అక్టోబర్23 (జై భీమ్ న్యూస్):**

దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఓ వాణిజ్య భవనంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. జోగేశ్వరి వెస్ట్ ఏరియాలోగల జేఎంఎస్ బిజినెస్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు ఎగిసిపడ్డాయి. దాంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయంతో మంటలను ఆర్పుతున్నారు. భవనం పై అంతస్తులో పలువురు చిక్కుకున్నారు. వారిని కిందకు దించేందుకు రెస్క్యూ టీమ్స్ ప్రయత్నిస్తున్నాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికిగల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

## ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

**'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి**

**పభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది**

**పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్,అక్టోబర్23(జై భీమ్ న్యూస్) :**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు."కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్.కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్.జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.





జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE

# కేయూ ఎస్సై జులుం

**కబ్జా భూమిలో ఏకపక్ష విచారణ.**
**పట్టదారులకు తీవ్ర అన్యాయం చేస్తున్న ఎస్సై బొజ్జ రవీందర్.**
**పట్టదారుల గోడును ఏమాత్రం పట్టించుకోకుండా కేసులు కడుతున్నాడు.**
**సామాన్యులను రక్షించాల్సిన అధికారులే ఇంతటి దారుణాలకు పాల్పడితే ఎలా.**
**బలవంతంగా కేసులు కట్టి జైలుకు పంపించడానికి తీవ్రంగా ప్రయత్నించాడు.**
**విచారణలో భాగంగా కబ్జాదారులు ఎవరో ఇప్పటివరకు తేల్చలేదు.**
**గతంలో పదుల సార్లు పేపర్లలో వచ్చిన పట్టాదారులకు జరిగిన న్యాయం ఏమి లేదు.**
**ఎస్సై బొజ్జ రవీందర్ దగ్గరుండి కబ్జా చేయిస్తున్నట్లు పడ్డదారుల ఆరోపణలు.**
**పోలీసు వ్యవస్థపై పూర్తి నమ్మకం పోయే విధంగా సామాన్యులను వేధిస్తున్న ఎస్సై రవీందర్.**
**ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ కేసులు కడుతున్నాడు.**
**ఎస్సై విచారణలో తేలిన ఆధారాలను పత్రిక ముఖంగా వెల్లడించాలి.**

**వరంగల్ క్రైమ్ జై భీమ్ న్యూస్:**

కేయూ బాలమిత్ర పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న బొజ్జ రవీందర్ గుండ్లసింగారం గ్రామంలోని కుమార్ పల్లి శివారులో ముస్లిం పట్టాదారులకు చెందిన సర్వేనెంబర్ 1/1 లో జరుగుతున్న భూకబ్జాలకు పట్టాదారులకు వ్యతిరేకంగా తీవ్రమైన ఒత్తిడి చేస్తూ కబ్జా చేయబడుతున్న స్థలంపై బత్తిని శ్రీనివాస్ రావు బత్తిని వేణుగోపాలరావు లకు ఏకపక్షంగా సహకరిస్తూ 100 డయల్ కాల్స్ ఆధారంగా పట్టాదారులపై కేసులు కడుతున్నాడని భూపట్టదారులు కన్నీరు మున్నీరవుతున్నారు. కబ్జా చేయబడుతున్న స్థలం పూర్తిగా పట్టాదారులదేనని జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా ఆర్డీవో జిల్లా ఎమ్మార్వోలు క్షేత్రస్థాయి విచారణతో కూడిన ఆధారాలను పట్టదారులకు అనుగుణంగా మంజూరు చేసినప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం బత్తిని శ్రీనివాస్ రావు అనే కబ్జాదారుడు ఎక్కడ భూమి చూపిస్తే అక్కడ కబ్జా చేసుకోమనే రీతిగా ఎస్సై సహకరిస్తున్నాడని పట్టాదారులు తీవ్రమైన బాధను వ్యక్తం చేస్తున్నారు. 15 సంవత్సరాలుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నామని ఆయనప్పటికిని ఇప్పటి వరకు మాకు ఏలాంటి న్యాయం జరుగకపోగా ప్రస్తుతం ఉన్నత అధికారుల పేర్లు చెబుతూ ఎస్సై బొజ్జ రవీందర్ కబ్జాదారులకు సహకరిస్తున్నారని పట్టాదారులు మనోవేదన చెందుతున్నారు. అందులో భాగంగానే గురువారం పట్టాదారులకు చెందిన వ్యక్తులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి బలవంతంగా కేసు కట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారని సాయంకాలం వేళలో బలవంతంగా వాంగ్మూలం రాయించుకొని భూమి మీదకి వెళ్లకూడదని ఒకవేళ వెళితే జైలుకు పంపిస్తానని బెదిరిస్తూ లిఖితపూర్వకంగా రాయించుకొని పంపించినట్లు భూ హక్కుదారులైన బాధితులు తెలుపుతున్నారు. భూ కబ్జాదారులకు సహకరించే ముందు కనీసం కొనుగోలు చేసిన పత్రాలు వాటి ఆధారాలు వాటి హద్దులు ఎటువైపు ఉన్నాయి ఎక్కడ కొన్నారు ఎవరుకొన్నారు కొన్న భూమిని ఎవరు అమ్ముకున్నారు.... మళ్ళీ వాళ్ళే పట్టాదారుల ఖాళీ స్థలంపై ఏవిధంగా కన్నేశారో ఎలా కబ్జాలు చేయడానికి ప్రయత్నిస్తున్నారో ఏమాత్రం పసిగట్టకుండా పట్టాదారులపై కేసులు కట్టడం పోలీసు వ్యవస్థకే తీరని మచ్చ లాంటిదన్నారు. పట్టాదారులు తెలిపిన వివరాలను పరిశీలించగా దస్తావేజు నెంబర్ 4851/981 ఆధారంగా బత్తిని రమణమ్మ భర్త చిన్నవెంకటయ్య సర్వే నెంబర్ 2 లోభూ పట్టాదారుల వద్ద గల భూమిని కొనుగోలు చేసి దానికిగాను 1/6 పహానిని నమోదు చేయించుకుని దానిని పూర్తిగా విక్రయించి ఇండ్లు కట్టుకొని కాంపౌండ్ వాల్ నిర్మించుకున్నారు. తదనంతరం పట్టాదారుల భూమియైనా 1/1లో బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాలరావులు బలవంతంగా కబ్జాలు చేస్తూ అక్రమంగా ఇండ్ల నిర్మాణం చేపడుతున్నారని పట్టాదారులు బోరున విలపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ నివేదికలలో బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాలరావు వాళ్ల కుటుంబ సభ్యులకు ఏ మాత్రం భూమి లేదని స్పష్టంగా తెలుపుతూ ఉత్తర్వులను మంజూరు చేసినప్పటికీ వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం సదరు భూకబ్జాదారులు చెబుతున్న మాటలను పట్టించుకోని ఎస్సై బొజ్జ రవీందర్ విపరీతంగా బెదిరింపులకు పాల్పడుతూ మహిళలని చూడకుండా కేసులు కడుతూ అక్రమంగా కబ్జాల పరంపరను కొనసాగిస్తున్నోళ్ళకు సహకరించడాన్ని ఎవరు అడ్డుకోలేకపోతున్నారని తీవ్రమైన మనోవేదనకు లోనవుతున్నారు. ఒకవైపు తెలంగాణ రాష్ట్ర డిజిపి భూ తగాదాలకు పోలీస్ అధికారులు దూరంగా ఉండాలని కఠినంగా ఆదేశిస్తే ఇక్కడ మాత్రం దానికి పూర్తి భిన్నంగా ఎస్సై బొజ్జ రవీందర్ కేవలం ఈ భూమిని కబ్జాదారులకు కట్టబెట్టడం కోసమే పోస్టింగ్ లాంగ్ స్టాండింగ్ లో ఉంచుతున్నారని దానిలో ఒక ఎమ్మెల్యే కు చెందిన ప్రధాన అనుచరుడు కాంగ్రెస్ నేత ఖమ్మానికి చెందిన ఒక మంత్రిచే రాజకీయ ఒత్తిళ్లకు పాల్పడుతున్నాడని పట్టాదారులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. దానివల్ల పట్టదారులపై అనేకమైన కేసులను పెట్టి పోలీసుల దృష్టిలో పట్టాదారులదే తప్పు అనే విధంగా తీవ్రమైన కుట్రలు పన్నుతూ అసత్యాలను చిత్రీకరిస్తున్నారని పట్టాదారులు ఆందోళన చెందుతున్నారు. భూకబ్జాదారులకు సహకరిస్తున్నారని బలంగా తెలపడానికి ప్రధాన కారణం ఎస్సై బొజ్జ రవీందర్ ప్రైవేట్ సర్వేయర్ తో మోకా మీదకు వెళ్లి పట్టాదారులతో గొడవకు దిగుతూ సర్వేలు చేయించిన విధానమే కొట్టొచ్చినట్టు కనబడుతుందని తెలిపారు. ఇరువర్గాల మధ్యలో భూహక్కుదారులకు కలిగి ఉన్న భూపత్రాలను పరిశీలిస్తూ ఇరువర్గాలు పోలీస్ స్టేషన్లో ఇచ్చిన వినతి పత్రాలను తీసుకొని వాటి హద్దుల ఆధారంగా విచారించాల్సిన ఎస్సై పట్టదారులు ఎన్నిసార్లు పిటిషన్ పెట్టిన పట్టించుకోకుండా కేవలం కబ్జాలకు సహకరించాలనే బలమైన సంకల్పాన్ని మనసులో పెట్టుకొని ఎస్సై అనే అధికారాన్ని చేతిలోకి తీసుకొని పట్టాదారులను చిత్రహింసలు పెడుతున్నారని కన్నీరు పెడుతున్నారు. భూ విచారణ చేయకుండా కేసులు ఎలా కడుతున్నారో పోలీస్ ఉన్నతాధికారులు కూడా మందలించకపోవడం విచారకరంగా ఉందని పట్టాదారులు తెలుపుతున్నారు. దస్తావేజు నెంబర్ 4851/1981 హద్దుల ప్రకారం తూర్పు హద్దు పట్టదారుల భూమని అప్పుడే స్పష్టంగా డాక్యుమెంటులో నమోదు చేయబడినప్పటికీ అట్టి భూమి ఎక్కడ ఉందో నిర్ధారించకుండా ఎస్సై ఎలా కబ్జాలకు సహకరిస్తున్నారని పట్టాదారులు పలు ఆరోపణలు చేస్తున్నారు. కేసుల విచారణ అధికారిగా ఉంటూ భూముల హద్దులు చూడకుండా హద్దులకు సంబంధించిన భూపత్రాలను పరిశీలించకుండా కేవలం పట్టాదారులను బెదిరిస్తూ అక్రమంగా బిల్డింగులు కట్టించాలనే దుర్బుద్ధిని మనసులో పెట్టుకొని ఇదంతా చేస్తున్నారని పట్టాదారులు ఆరోపిస్తున్నారు. సామాన్యులకు రక్షణ కల్పించాల్సిన ఎస్సై కరుడుగట్టిన భూకబ్జాలను సహకరిస్తూ సపోర్ట్ చేస్తూ భూకబ్జాలను పెంచి పోషించడంలో ఎలాంటి అర్థముందో పత్రిక ముఖంగా తెలుపాలని పట్టాదారులు డిమాండ్ చేస్తున్నారు. గత సిపి ఏవి రంగనాథ్ సదర్ వ్యక్తులైన బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాలరావు భూకబ్జాలకు పాల్పడుతున్నారని నిర్ధారించిన సందర్భంలో సామాన్య ప్రజలు గత సీపీకి పాలాభిషేకాలు చేశారన్న సంగతిని మర్చిపోవద్దని గుర్తు చేస్తున్నారు. బత్తిని శ్రీనివాసరావు అక్రమంగా పొందుకున్న ఇండ్ల నిర్మాణ అనుమతులకు మున్సిపల్ అధికారులకు చూపిస్తున్న భూపత్రాలకు మౌఖికంగా కబ్జా చేస్తున్న పట్టదారులు భూమి సర్వేనెంబర్ 1/1 స్థలానికి ఏ విధమైన సంబంధం లేదని అతడు చూపిస్తున్న డాక్యుమెంట్ లోనే స్పష్టంగా వెల్లడవుతున్నప్పటికీ కేవలం అక్రమంగా తీసుకున్న మున్సిపల్ బిల్డింగ్ అనుమతులకు గాను ఇప్పటికే అక్రమంగా నాలుగు బిల్డింగులు యెల్ల స్రవంతి పేరు మీద నిర్మించుకొని కబ్జాలు చేశాడని వాటిపై క్షేత్రస్థాయి విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు పట్టాదారులకు సంబంధించిన ఇతర ఖాలి స్థలాన్ని కూడా క్రూరంగా కబ్జాలు చేయిస్తూ పట్టాదారులను వేధించడం ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మొట్టమొదటిగా చూస్తున్నామని పట్టాదారులు తెలుపుతున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి మాకు రక్షణ కల్పిస్తూ మాపై అక్రమంగా కేసులు పెడుతూ భూకబ్జాదారులైన బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాలరావు ఏకపక్షంగా సహకరిస్తున్న ఎస్సై రవీందర్ పై కఠినమైన చర్యలు తీసుకోవాలని పట్టదారులైన ముస్లిం మహిళలు కన్నీరు పెడుతూ వేడుకుంటున్నారు. కబ్జా చేయబడుతున్న స్థలంపై బహిరంగంగా పత్రికా ముఖంగా ఎస్సై బొజ్జ రవీందర్ విచారించిన ఆధారాలతో చర్చకు రావాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లా (అసిస్టెంట్ డైరెక్టర్ )







అధికారిచే బత్తిని శ్రీనివాసరావు (ఒక మహిళా పేరు మీద) తీసుకున్న అక్రమ బిల్లింగ్ అనుమతికి సంబంధించిన భూములను కొలిపించి భూపత్రాల ఆధారంగా హద్దులు నిర్ధారించి కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠినంగా శిక్షించాలని పట్టదారులు కోరారు. భూకబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులకు సహకరిస్తున్న ఎస్సై బొజ్జ రవీందర్ తీరు పట్ల పట్టాదారులకు న్యాయం చేయడం లేదనే విషయంతో పాటు భూకబ్జాదారుల పక్షాన ఏకపక్ష నిర్ణయాలను చేస్తూ కేసులు కడుతున్నాడనే విషయాలపై వివరణ కోసం పలుమార్లు సంప్రదించగా ఎస్సై రవీందర్ చిట్ట చివరకు స్పందిస్తూ కేసులు కట్టిన విషయం నిజమేనని పట్టదారుల వద్ద నుండి ఎలాంటి వాంగ్మూలం తీసుకోలేదని కేసులకు సంబంధించిన వివరాలను కోర్టుకు సమర్పిస్తామని అక్కడ తేల్చుకోని చెప్పారు. ఏసిపి సూచనలతోనే కేసు విచారణ చేస్తున్నానని తెలుపుతూ కేసులకు సంబంధించిన విచారణ వివరాలను చెప్పేది లేదంటూ తేల్చేశారు.

## రాశీకన్నా భర్త ఏడాదికి ఎంత సంపాదిస్తున్నాడో ఎలుసా..?



తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాశీ ఖన్నా. తెలుగులో ఊహలు గుసగుసలాడే సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాశీ.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఢిల్లీకి చెందిన ఈ అమ్మడు.. చిన్నప్పటి నుంచి ఆఫీసర్ కావాలనుకుంది. అందుకే చదువుల్లో ముందుండేది. అయితే అనుకోకుండా సినీరంగం వైపు అడుగులు వేసింది. మొదట్లో చిన్న చిన్న ప్రకటనలు చేసిన రాశీ ఖన్నా.. ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. 2013లో మద్రాస్ కేఫ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళంలో వరుస అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్ మారిపోయింది. జిల్, మనం, జోరు, శివమ్, బెంగాల్ టైగర్, సుప్రీమ్, జై లవ కుశ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా వరుస సినిమాలతో దక్షిణాదిలో చక్రం తిప్పిన ఈ బ్యూటీ.. ఇప్పుడు హిందీ సినిమాలపై ఫోకస్ పెట్టింది. కొన్నాళ్లుగా హిందీలో వరుస సినిమాల్లో నటిస్తుంది. చాలా కాలం తర్వాత ఇటీవలే తెలుసు కదా సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. దీపావళి పండగ సందర్భంగా అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా బుల్లితెరపై ఓ షోలో పాల్గొన్న రాశీ ఖన్నా.. తనకు కాబోయే భర్త గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తెలుసు కదా సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ షోలో శ్రీనిధి శెట్టితో కలిసి పాల్గొంది రాశీ ఖన్నా. ఈ క్రమంలోనే మీకు కాబోయే భర్త ఎలా ఉండాలి ? ఎలాంటి క్వాలిటీస్ ఉండాలి అని అడగ్గా.. ఇద్దరు హీరోయిన్స్ బోర్డు పై రాసి చూపించారు. ఇందులో రాశీ తన కాబోయే భర్త గురించి రాసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. తన కాబోయే భర్త వయసు 35 నుంచి 38 ఏళ్ల మధ్య ఉండాలని.. హైట్ 5 అడుగుల 9 అంగుళాల నుంచి 6 అడుగుల 3 అంగుళాల మధ్య ఉండాలని రాసింది. అలాగే బరువు 85 కేజీలు ఉండాలని..ఆస్తులు పెద్దగా ఉండాల్సిన అవసరం లేదని తెలిపింది. యాక్టర్ కానీ, డాక్టర్ గానీ అయితే ఓకే అని.. ముఖ్యంగా ఏడాదికి కోటి రూపాయల శాలరీ ఉండాలని చెప్పడంతో అందరూ షాకయ్యారు. ప్రస్తుతం రాశీ రాసిన కామెంట్స్ చక్కర్లు కొడుతున్నాయి.



## రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్‌కల్

టాలీవుడ్ దర్శకుడు మారుతి–గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రాజాసాబ్. హార్రర్ కామెడీ జోనర్‌లో పాన్ ఇండియా బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్ధికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ప్రభాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజాసాబ్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. కారు రూఫ్‌టాప్‌పై స్టైలిష్‌గా కూర్చున్న రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్ కమ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇప్పటికే రాజాసాబ్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా.. కామెడీ, లవ్, రొమాన్స్, హార్రర్ లాంటి ఎలిమెంట్స్‌తో మారుతి మార్క్ కామెడీ టచ్‌తో సినిమా ఉండబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. మేకర్స్ చాలా రోజుల క్రితం రాజాసాబ్ గ్లింప్స్ లాంచ్ చేశారని తెలిసిందే. గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.